www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | శుక్రవారం 07, నవంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 169 | పేజీలు: 08 | వెల: 5/

## నేటి కేబినేట్ భేటీ వాయిదా

- తిరిగి 12న జరపాలని నిర్ణయం



హైదరాబాద్,నవంబర్6(వార్త వేదిక సూర్య): నేడు జరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా పడింది. ఈ నెల 12వ తేదీన తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. హైకోర్టు తీర్పు కారణంగా వాయిదా పడిన స్థానిక ఎన్నికలపై చివరిసారిగా జరిగిన కేబినెట్ లోనూ క్లారిటీ రాలేదు. నవంబర్ 7న జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ సమావేశాన్ని ఈ నెల 12వ తేదీకి ప్రభుత్వం వాయిదా వేసింది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

# గెలువబోతున్నాం..

- చిన్న ఏమరపాటు కూడా పనికి రాదు
- ఈ మూడు రోజులు అత్యంత జాగ్రత్తగా ఉండాలి
- ప్రతి ఓటరును కలిసి మన వాయిస్ వినిపించాలి
- బిఆర్ఎస్ దుష్ప్రచారాలను గట్టిగా తిప్పికొట్టాలి
- మంత్రులు, పార్టీ నేతలకు సీఎం దిశానిర్దేశం



హైదరాబాద్,నవంబర్6(వార్త వేదిక సూర్య): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. ఇక్కడ ఖచ్చితంగా గెలవబోతున్నామని, అందువల్ల మెర్జీ కోసం కృషి చేయాలన్నారు. అలాగే ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతి ఒక్కరూ బూత్‌కు వచ్చి ఓటేసేలా చూసుకోవాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. ఇప్పటికే మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడప గడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా గత నెల 31, ఈ నెల 1, 4, 5 తేదీల్లో నియోజక వర్గంలోని పలు డివిజన్లలో రోడ్ షోలు నిర్వహించడంతో పాటు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో.. క్షేత్ర స్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మంత్రులందరికి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి....ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలువబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు సూచించారు. మంత్రులు, పార్టీ నాయకులు అందరూ మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ చేస్తున్న ఫేక్ మిగతా 2లో..

## గతంలో వచ్చిన 25వేల ఓట్లు తెచ్చుకోగలరా..?

- మీకు పదివేల లోపే ఓట్లు రాలుతాయి
- కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం సవాల్



హైదరాబాద్,నవంబర్6(వార్త వేదిక సూర్య): కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి సవాల్ విసిరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేసిన అభ్యర్థికి 25 వేల ఓట్లు వచ్చాయని, మిగతా 2లో..

## వందేమాతరానికి 150 ఏళ్లు

- ఏడాదిపాటు దేశ వ్యాప్తంగా ఉత్సవాలు
- నేడు ఢిల్లీలో వేడుకలను ప్రారంభించనున్న ప్రధాని



న్యూఢిల్లీ,నవంబర్6(వార్త వేదిక సూర్య): జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సాంస్కృతిక మంత్రిత్వ మిగతా 2లో..


## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మూడ్రోజులు మందు బంద్




హైదరాబాద్,నవంబర్6(వార్త వేదిక సూర్య): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో సైబరాబాద్‌లో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు క్లోజ్ కానున్నాయి. నవంబర్ 9 సాయంత్రం 6 గంటల నుంచి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు, బార్లు మూసివేయనున్నారు. అలాగే ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు నవంబర్ 14న ఉదయం 6 గంటల నుంచి మిగతా 2లో..

## తెలంగాణ వర్సిటీలో 45మంది ప్రొఫెసర్లకు షాక్

- ఆనాటి నియామకాలు చెల్లవంటూ హైకోర్టు తీర్పు



హైదరాబాద్,నవంబర్6 (వార్త వేదిక సూర్య): తెలంగాణ యూనివర్సిటీలో 2012 నాటి నియామకాలు చెల్లవని హైకోర్టు తన తుది తీర్పులో స్పష్టం చేసింది. 2012లో జారీ చేసిన నోటిఫికేషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపి.. ఈ తీర్పును వెలువరించింది. ఈ తాజా తీర్పు కారణంగా 45 మంది ప్రొఫెసర్లు.. మిగతా 2లో..

## టోపీ పెట్టుకునే రోజు వస్తే తల నరుక్కుంటా!

- నేను హిందువును... టోపీ పెట్టి, దొంగ నమాజ్ చేసి ఇతర మతాలను కించపర్చను
- మాగంటి గోపీనాథ్ చావుకు కేటీఆరే కారణం
- గోపీనాథ్ తల్లి చెప్పిన మాట ఇది
- రేవంత్‌కు దమ్ముంటే....గోపీనాథ్ చావుపై సమగ్ర విచారణ జరిపించాలి
- కేటీఆర్‌కు వావి వరసల్లేవు.... చిన్నా పెద్దా ముసలి ముతక అనే తేడా లేనే లేదు
- సీఎం పదవి కోసం ఏమైనా చేసే రకం
- కవిత... మీ తండ్రి వద్దకు పోయి అప్పుడప్పుడు బాగోగులు చూసుకో
- రాష్ట్రంలో ఏనుగులు తినేటోడు పోయి పీనుగలు పీక్క తినేటోడు వచ్చిండు
- ఎంఐఎం నాయకులు చైన్ స్నాచర్స్... వాళ్లతో జాగ్రత్త
- పొరపాటున కాంగ్రెసోళ్లు గెలిస్తే ఆడవాళ్ల మెడలో ఉన్న మంగళ సూత్రం కూడా గుంజుకుపోతారు జాగ్రత్త
- కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగితే రూ.9 వేల కోట్లపైనే సీబీఐ విచారణ ఎందుకు కోరినట్లు?
- రూ.లక్ష కోట్ల అవినీతిపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా?
- లక్ష ఓట్ల కోసం ఒవైసీ సంకుతున్న కాంగ్రెస్
- రావు వచ్చినా, రెడ్డి వచ్చినా మేం చెప్పినట్లు వినాల్సిందేనని ఒవైసీ చెప్పినా పౌరుషం లేని దద్దమ్మలు కాంగ్రెసోళ్లు



- టోపీ పెట్టుకున్న రేవంత్ రెడ్డిని చూస్తే సినిమా యాక్టర్ వేణుమాధవ్ గుర్తుకొచ్చిండు
- అజహరుద్దీన్ చేత వక్రతుండ అని గణేష్ మంత్రం చదవించే దమ్ముందా?
- ఒవైసీ సోదరులను భాగ్యలక్ష్మీ టెంపుల్ కు తీసుకుపోయి బొట్టు పెట్టించి అమ్మవారి పాట పాడించే దమ్ముందా?
- జూబ్లిహిల్స్ హిందువులారా... 70 శాతం ఓట్ల సత్తా ఏందో చూపించండి

హైదరాబాద్,నవంబర్ 6(వార్త వేదిక సూర్య): "ఓట్ల కాంగ్రెసోళ్లు తురకోళ్ల లెక్క టోపీ పెట్టుకుని, నమాజ్ చేస్తూ డ్రామాలాడుతున్నరు. మిగతా 2లో..



## జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

- ఇందులో గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాత్రా ఉంది
- ప్రచారంలో గత హామీలపై స్పష్టత ఇవ్వని కాంగ్రెస్
- సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదే
- ముస్లింలు కాంగ్రెస్‌కు ఇజ్జత్ అయితే..మరి హిందువులో
- మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కిషన్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్ 6(వార్త వేదిక సూర్య): గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత రాష్ట్రసమితికి మూడో స్థానం వచ్చిందన్న ఆయన.. ఓటర్లలో ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని మిగతా 2లో..

## బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్
- డిప్యూటీ సీఎం సిన్హా కారుపై దాడి



పాట్నా,నవంబర్6 (వార్త వేదిక సూర్య): దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన బీహార్ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ పూర్తయింది. సాయంత్రం 5 గంటల సమయం వరకు 60.13 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. బీహార్ రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ మిగతా 2లో..



## జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది!

- గెలిచి చేసేదేమీ లేదన్నది ప్రజలకూ తెలుసు
- గెలవడం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకే అవసరం
- ఓడినా గెలిచినా బిజెపికి వచ్చే నష్టం లేదు

హైదరాబాద్,నవంబర్6(వార్త వేదిక సూర్య): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం హోరాహోరీ పోరు సాగుతోంది. అతిరథ మహారథులంతా ప్రచారంలో దిగారు. కాంగ్రెస్ తరపున సిఎం రేవంత్, మంత్రులు గల్లీగల్లీ ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్తో సవాళ్లు విసురుతున్నారు. బిఆర్ఎస్ తరపున కెటిఆర్ ముందు వరసలో ఉన్నారు. అనేకమంది బిఆర్ఎస్ నేతలు ఉన్నా ఆయనే ముందుండి నడుపుతున్నారు. ఇక బిజెపి నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎవరికి వారు విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ ఉప ఎన్నిక వేడెక్కింది. గెలిస్తే కాంగ్రెస్‌కు పరువు ఉంటుంది. తమ పథకాలకు ప్రజలు ఆమోదిస్తున్నారని, పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పుకోవచ్చు. బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై దుమ్మెత్తిపోసే అవకాశం మరింత పెరుగుతుంది. ఎంతమంది వచ్చినా ప్రజలు తమ వెన్నంటే ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇక బిజెపి గెలిస్తే మిగతా 2లో..



## రేవంత్‌రెడ్డిపై ఈసీకి బీఆర్ఎస్ ఫిర్యాదు!

- ముస్లింలపై దాడులు, వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోండి
- ఈసీ సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేసిన మండలి ప్రతిపక్ష నేత మధుసూధనాచారి, జీవన్‌రెడ్డి, ముస్లిం నేతలు
- సీఈవోకు వేర్వేరుగా ఫిర్యాదు
- తక్షణమే రేవంత్‌పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

హైదరాబాద్,నవంబర్6(వార్త వేదిక సూర్య): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి దిగజారి చేస్తున్న ప్రయత్నాలను, కబారు మాటలను పరిశీలించి, వారిపై తగిన చర్యలు తీసుకోవాలి అని సీఈవో తెలంగాణ సుదర్శన్‌రెడ్డిని కోరినట్టు శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనాచారి తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మిగతా 2లో..



## ఉప ఎన్నిక రాగానే ఎన్టీఆర్ యాదికి వచ్చాడా..!

- రేవంత్ ఎన్టీఆర్ విగ్రహ ప్రకటనపై మండిపడ్డ బీఆర్ఎస్
- గోపీనాథ్ అసలుసిసలు ఎన్టీఆర్ అభిమాని అన్న పువ్వాడ, నామా

హైదరాబాద్,నవంబర్6(వార్త వేదిక సూర్య): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రావడంతోనే ఎన్టీఆర్ విగ్రహం పేరిట సీఎం రేవంత్ రెడ్డి హడావుడి చేస్తున్నాడని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మండిపడ్డారు. మాజీ ఎంపీ నామా నాగేశ్వర్ రావుతో కలిసి పువ్వాడ అజయ్ మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ పట్ల మాగంటి గోపినాథ్ ఎంత విశ్వాసంగా ఉన్నారో.. కేసీఆర్ పట్ల అంత కంటే ఎక్కువగా ఉన్నారు. తనను పార్టీ మారమని ఒత్తిడి తెచ్చారని అయినా చివరివరకు కేసీఆర్‌తోనే ఉంటానని వారికి చెప్పానని గోపినాథ్ అన్నారు. గోపినాథ్ చనిపోయినపుడు కేసీఆర్ తన సొంత కుటుంబ సభ్యుడు కోల్పోతే ఎంత భాధపడుతారో అంత భాధ పడ్డారు. మాగంటి సునీత కన్నీళ్లను కూడా మంత్రులు వెటకారం చేసేలా మాట్లాడడాన్ని ప్రపంచం అంతా చూసింది. ఒక ఆడబిడ్డపై అంత నీచంగా మాట్లాడడం తగదు అని పువ్వాడ అజయ్ పేర్కొన్నారు. అన్ని వర్గాలకు గుర్తింపు ఇచ్చినట్లే కమ్మ సామాజికవర్గానికి కూడా కేసీఆర్ మంచి గుర్తింపు ఇచ్చారు. రాజకీయంగా, అన్ని రంగాల్లోనూ అవకాశాలు చాలా ఇచ్చి ప్రోత్సహించారు. సినీ నటుడు కృష్ణ చనిపోతే అధికార లాంఛనాలతో అంత్యక్రియలు చేయాలని చెప్పిన మహనీయుడు కేసీఆర్. ఇవాళ ఎన్నిక వచ్చిందని ఎన్టీఆర్ విగ్రహం పేరిట సీఎం రేవంత్ హడావుడి చేస్తున్నారు అని మాజీ మంత్రి పువ్వాడ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎంపీ నామా నాగేశ్వర్ రావు నిప్పులు చెరిగారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాగానే ఎన్టీఆర్ విగ్రహం పెడతామని ఎన్టీఆర్ పేరు రేవంత్ మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## ఉప ఎన్నిక రాగానే ఎన్టీఆర్ యాదికి వచ్చాడా..!

(మొదటి పేజీ తరువాయి)

రెడ్డి వాడుకుంటున్నాడు. తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు, ఎందుకు ఎన్టీఆర్ విగ్రహం గుర్తుకురాలేదని నిలదీశారు. ఎన్టీఆర్ అభిమాని మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో వచ్చిన ఎన్నికలో సునీతకు కేసీఆర్ అవకాశం ఇచ్చారు. మూడుసార్లు గోపీని ఆదరించినట్లే సునీతను ఆదరించాలి. 1983 నుంచి చివరి వరకు ఎన్టీఆర్ వెంట ఉన్న నేత మాగంటి గోపీనాథ్. పదేళ్లలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రంలో, హైదరాబాద్‌లో కనీవిని ఎరగని అభివృద్ధి జరిగింది. హైదరాబాద్ అభివృద్ధి చూసే మొన్నటి ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించారు అని నామా నాగేశ్వర్ రావు గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి ఎన్టీఆర్ ఇవాళ గుర్తుకు వచ్చారా? ఖమ్మంలో 60 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని మేము పెట్టాం, ఎన్టీఆర్ చరిత్రను గ్రానైట్‌పై రాశాం. ఎన్టీఆర్ చరిత్ర ఉన్న గ్రానైట్ రాళ్లను తొలగించారు. ఇవాళ ఉప ఎన్నిక కోసం ఎన్టీఆర్ విగ్రహం అని మాట్లాడుతున్నారు. పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశాం. రాజకీయ అవకాశాల కోసం అన్ని పార్టీలు తిరిగిన వారు రేపు ఏ పార్టీలో ఉంటారో తెలియదు. సామాజిక వర్గం మొత్తం తనవైపే ఉందని చెప్పడం సరికాదు అని మాజీ ఎంపీ నామా పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిని చూసి ప్రజలు తీర్పు ఇవ్వాలి. రెండేళ్ల కాంగ్రెస్ పాలన ఎలా సాగుతుందో అందరమూ చూస్తున్నాం. మాగంటి సునీతను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని నామా నాగేశ్వర్ రావు పేర్కొన్నారు. కేసీఆర్ ఇక్కడ స్థిరపడ్డ పక్క రాష్ట్రాల వారిని అక్కున చేర్చుకున్నాడు. రామోజీ రావును పక్కా రాష్ట్రం పోలీసులు అరెస్టు చేసేందుకు వస్తే, నా రాష్ట్రం నుండి ఎవరిని అరెస్టు చేయడానికి వీలు లేదని, రామోజీ రావు మీద చెయ్యి కూడా పడకుండా కేసీఆర్ అడ్డుకున్నాడు అని నామా నాగేశ్వర్ రావు తెలిపారు.

## వందేమాతరానికి 150 ఏళ్లు

(మొదటి పేజీ తరువాయి)

శాఖ ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించనుంది. భారతదేశ స్వాతంత్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు నవంబర్ 7 నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయి. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్నాయి. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మూడ్రోజులు మందు బంద్

(మొదటి పేజీ తరువాయి)

లెక్కింపు పూర్తయ్యే వరకు, అవసరమైతే రిపోల్ రోజు కూడా వైన్ షాప్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968లోని సెక్షన్ 20 ప్రకారం అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. ఉత్తర్వుల ప్రకారం.. సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రాంతాల్లో ఉన్న అన్ని వైన్ షాపులు, టాడీ దుకాణాలు సహా రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు, స్టార్ హోటల్స్, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లు మూసివేయనున్నారు. ఈ ఆదేశాలు 9 సాయంత్రం 6 గంటల నుండి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు, అవసరమైతే రిపోల్ రోజు కూడా ఆంక్షలు కొనసాగుతాయి. ఈ ఆదేశాలు ప్రజాప్రతినిధుల చట్టం 1951 లోని సెక్షన్ 135-ప్రకారం జారీ చేయబడ్డాయని కమిషనర్ అవినాష్ మోహంతీ తెలిపారు.

## తెలంగాణ వర్సిటీలో 45మంది ప్రొఫెసర్లకు షాక్

(మొదటి పేజీ తరువాయి)

తమ ఉద్యోగాలను కోల్పోయినట్టు అయ్యింది. అయితే కొత్త నోటిఫికేషన్లు జారీ చేసుకొని వచ్చుంటూ తెలంగాణ యూనివర్సిటీకి ఈ సందర్భంగా హైకోర్టు స్పష్టం చేసింది. 2012లో 91 పోస్టులకు తెలంగాణ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2012లో విడుదలైన సదరు నోటిఫికేషన్‌లో చేర్చాల్సిన పోస్టులు చేర్చక పోవడం.. అలాగే చేర్చకూడని పోస్టులు చేర్చారంటూ పలువురు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. నేపథ్యంలో దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘ విచారణ చేపట్టింది. గురువారం ఈ తుది తీర్పును హైకోర్టు వెలువరించింది. మరోవైపు.. సవరించిన రోస్టర్ పాయింట్లు మారిపోయాయని ఈ సందర్భంగా హైకోర్టు దృష్టికి పిటిషనర్లు తీసుకు వెళ్లారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలువబోతున్నాం..

(మొదటి పేజీ తరువాయి)

ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారానికి గట్టిగా కౌంటర్ ఇవ్వాలని సూచించారు. మంత్రులు ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రోజుకో సర్వేను వదులుతూ ప్రజలను, ఓటర్లను బీఆర్ఎస్ సోషల్ మీడియా గందరగోళానికి గురి చేసేందుకు ప్రయత్నిస్తోందని, ఫీల్డ్ లో కాంగ్రెస్ కు బలం ఉందని, నవీన్ యాదవ్ మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని గ్రౌండ్ రిపోర్టులు చెబుతున్నాయని అన్నారు. ప్రచారానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉందని, ప్రతి గంటను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఓటరుకు పథకాల ద్వారా చేరాలని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చేర్చే బాధ్యతను మంత్రులు, పార్టీ నాయకులు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు రోజుల్లో పోల్ మేనేజ్మెంట్ పై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటి వరకు సాగిన ప్రచారంపై రివ్యూ చేశారు. ఈ సెగ్మెంట్‌లో పోలింగ్ పర్సంటేజీ పెంచడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం ఈ రివ్యూలో సూచించినట్లు సమాచారం. ఇక్కడ మొత్తం 4,01,365 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2,08,561(మంది, మహిళలు 1,92,779 మంది, ఇతరులు 25 మంది ఉన్నారు. వీళ్లంతా 139 పోలింగ్ కేంద్రాల్లోని 407 పోలింగ్ బూత్‌లలో ఓటు హక్కు వినియోగించు కోనున్నారు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇక్కడ చాలా తక్కువగా పోలింగ్ శాతం నమోదవుతోంది.ఇక్కడ 2009 లో 52.76శాతం , 2014లో 50.18, 2018లో 45.59 2023లో 47.49 శాతం పోలింగ్ నమోదవుతోంది. దానిని పెంచడం, ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రం వరకూ వచ్చేలా చర్యలు తీసుకోవడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం చెప్పినట్టు సమాచారం.

## గతంలో వచ్చిన 25వేల ఓట్లు తెచ్చుకోగలరా..?

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో 25 వేలకు ఒక్క ఓటు తగ్గకుండా తీసుకువస్తే.. మీరేం చెబితే అందుకు తాను సిద్ధం అని చెప్పారు. 25 వేల ఓట్లు బీజేపీ అభ్యర్థికి రాకపోతే.. తాను చెప్పింది చేయడానికి కిషన్ రెడ్డి సిద్ధమా? అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పదివేల లోపే బీజేపీకి ఓట్లు వస్తాయని పొన్నం ప్రభాకర్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా యూసఫ్ గూడలో ప్రచారంలో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 'మా అభ్యర్థి యువకుడు, స్థానికుడు, ఉత్సాహవంతుడు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధికి అవకాశం ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. గతంలో అధికారంలో ఉండి కూడా అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు మావైపు ఉన్నారు. మేము అధికారంలోకి వచ్చి అందించిన అనేక సంక్షేమ పథకాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ తరఫున సానుకూలంగా ఉన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని అభివృద్ధి చేయించు కుంటున్నారో.. ఇక్కడి ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధి చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. బీఆర్ఎస్ పెన్షన్లు ఇచ్చిన నిధులను కూడా లెక్క చెబితే.. అది అభివృద్ధి అవుతుందా?. అభివృద్ధి చేయడం అంటే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా డెవలప్ చేయడం. ఈ రెండు నెలల్లోనే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా 2500 కోట్ల అభివృద్ధి పనులను చేశామని అన్నారు. 'దివంగత మాజీ ఎమ్మెల్యే గోపీనాథ్ తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదు. ఇక మా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇక్కడ సమస్యలను రిప్రెంటేషన్ చేయడంలో విఫలమయ్యాడు. భవిష్యత్తులో జూబ్లీహిల్స్ సంబంధించిన ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కిషన్ రెడ్డికి సహకరించింది. అందుకే ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గురుదక్షిణగా బీజేపీ అభ్యర్థిని బీఆర్ఎస్కు తాకట్టు పెట్టాడు. మీ ప్రచారం సరళి చూసిన ప్రజలు మీ సొంత ఎమ్మెల్యే రాజాసింగ్ బీఆర్ఎస్ పార్టీకి లొంగిపోయారని అంటున్నారు. బీఆర్ఎస్, బీజేపీలో మీ ఓటు ఎటు వేసిన సరే అనే ప్రవర్తన కనిపిస్తుందని ప్రజలే అంటున్నారు.

## జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం లో 6 గ్యారంటీలను గానీ, 400 పైచిలుకు హామీల గురించి గానీ ఎక్కడా ప్రస్తావించడం లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడంపైనే దృష్టి పెడుతోందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో అనేక సమస్యలున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్‌లో లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఏ పార్టీకి ఓటు వేయాలనే దానిపై ఓటర్లు ఇంకా నిర్ణయానికి రాలేదని.. అందుకే సర్వేల్లో కూడా స్పష్టత లేదని కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ వెనుకబాటుకు గతంలో పాలించిన బిఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, గ్యారెంటీలపై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదేనని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. దీనికి సంబంధించి ఒక పోస్ట్ ను కూడా కిషన్ రెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్లో పెట్టారు. 'ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి 'ఇజ్జత్' అంటావు, మరి హిందువులు ఇజ్జత్ కాదా మిస్టర్ రేవంత్ రెడ్డి? మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందువులకు గౌరవం లేదా? ఎర్రగడ్డలో ఖబరస్థాన్ కోసం స్థలం ఇచ్చేందుకు మనసొచ్చింది కానీ, బంజారాహిల్స్‌లో పెద్దమ్మ తల్లి గుడికి 50 గజాలు స్థలం ఇవ్వడం ఎందుకు కుదరలేదు. హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవు. ఎన్నాళ్లు మజ్లిస్‌ను భుజాన ఎక్కించుకొని తిరుగుతావో తిరుగు. ప్రజలే నీకు గట్టి బుద్ధి చెబుతారని అంటూ కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఓటు వేయక పోతే సన్న బియ్యం, ఫ్రీ బస్ ఆగిపోతుంది అని సీఎం అన్నారు.. సన్నబియ్యం లో కేంద్ర ప్రభుత్వానిదే సింహభాగం.. ఏ విధంగా సీఎం ఆపుతారో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. సకల సమస్యలకు పరిష్కారం ఫ్రీ బస్సు అనే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన నిధులను, వచ్చిన సంస్థల వివరాలు కిషన్‌రెడ్డి వివరించారు. వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో బీబీనగర్ ఎయిమ్స్ భవనాలు ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభమవుతాయని వెల్లడించారు. 2 వందల బస్తీ దవాఖానలు కేంద్రం సహకారంతో నడుస్తున్నాయి. కేసీఆర్ పేరు మార్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 101 అభివృద్ధి కార్యక్రమాలు హైద్రాబాద్ పరిధిలో జరుగుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి స్థాయికు దిగజారి నేను అడ్డుకుంటున్నాను అని మాట్లాడుతున్నారు. మెట్రో గురుంచి కూడా మాట్లాడుతున్నారు.. ఎల్ అండ్ టి మేము చేయలేము అంటుంది? ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలి? కొత్త డిపిఆర్ కేంద్రానికి ఇవ్వాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ బిడ్డగా నా నియోజక వర్గం అభివృద్ధి కోరుకుంటా.. బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి.. తెలంగాణ కోసం మా కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాను.. వివిధ అంశాల పై కేసీఆర్‌కు 40 లెటర్లు రాశాను.. స్పందించలేదు.. అలాంటి వాళ్లు కూడా విమర్శలు చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు.. హైద్రాబాద్ లో డిఫెన్స్ మీద లక్ష 40 వేల కోట్లు ఖర్చు పెట్టింది కేంద్రం.. అని వెల్లడించారు. పత్తి రైతులు ఆందోళన చెందొద్దు? మార్చి వరకు పత్తి కొంటాం.. కాంగ్రెస్ పార్టీ వి కూడా చాలా సార్లు డిపాజిట్ రాలేదు.. జూబ్లీహిల్స్ నాకు తెలుసు? అక్కడి ప్రజలు ఓటు వేసేది.. కౌంటింగ్ రోజు తెలుస్తుంది ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయి.. రేవంత్ రెడ్డి మాటలను సిరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదు.. ఆయన మాట్లాడుతూ పోతుంటారు మనం వింటూ పోవాలి.. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్ట్ మీద సిబిఐ దర్యాప్తు జరపాలి అని మేము అడుగుతున్నాం.. హై కోర్టులో కేసు నడుస్తుంది.. నేను కూడా ఢిల్లితో మాట్లాడతా.. ఢిల్లి స్థాయిలో ఒప్పందం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు జరిగింది. రేవంత్‌ను సీఎంగా కొనసాగించాలని రాహుల్‌కు ఇష్టం లేదని కేటీఆర్ అంటున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

స్థానాలకు గానూ ఈ రోజు తొలిదశ పోలింగ్‌లో భాగంగా 121 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మిగిలిన అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. మొత్తం 121 నియోజకవర్గాల్లో పోలింగ్ దాదాపు ప్రశాంతంగానే జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం కాస్త ఆందోళన నెలకొంది. బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు . విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ హింసాత్మకంగా మారింది. గురువారం ఉదయం 7 గంటలకు తొలి దశ పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సమయంలో బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్



నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తన కాన్వాయ్‌పై ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ ఆటవిక పాలన తప్పదని విజయ్ కుమార్ సిన్హా హెచ్చరించారు. లఖిసరాయ్ నియోజక వర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు. విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించి వీడియో వైరల్‌గా మారింది. తన నియోజకవర్గంలో ఓ పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోలేదని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం. పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి జనసమూహాన్ని వెనక్కి నెట్టి, విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీహార్ రాష్ట్ర డీజీపీని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించినట్టు ఈసీ తెలిపింది.

## రేవంత్‌రెడ్డిపై ఈసీకి బీఆర్ఎస్ ఫిర్యాదు!

(మొదటి పేజీ తరువాయి)

ముస్లింపై చేసిన దాడులు, వ్యాఖ్యలపై గురువారం ఈసీకి ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు. ఈ మేరకు సీఈవో తెలంగాణ సుదర్శన్‌రెడ్డిని ఫిర్యాదు కాపీ అందచేసినట్టు పేర్కొన్నారు. అనంతరం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. 'బీఆర్ఎస్ పార్టీ ఒక చారిత్రక బాధ్యతను నిర్వహించింది. తెలంగాణ ప్రజలు 60 సంవత్సరాలు పడిన గోసను, అన్యాయం, అవమానం, అవహేళనకు గురైన తెలంగాణ జాతిని విముక్తి చేసింది, దానికి కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేసింది. అధికారంలోకి వచ్చిన తర్వాత దేశానికే ఆదర్శవంతమైన పాలను అందించింది ' అని కొనియాడారు.

ఎవరు ఊహించని విధంగా తెలంగాణ వచ్చిన తర్వాత, అనేక కార్యక్రమాలు ప్రవేశ పెట్టి అమలు చేసిందని, ప్రజా జీవితాలలో వెలుగులు నింపిన పార్టీ బీఆర్ఎస్ అని కొనియాడారు. ఆరోజు పోరాటం చేసి, ఆ తర్వాత మార్పును తీసుకురావడంతో పాటు, ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉండి, సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీల అమలు కోసం అనుక్షణం కోసం నిలదీస్తున్నదీ కూడా ఈ బీఆర్ఎస్ పార్టీనే అని తెలిపారు. అలాంటి చరిత్ర ఉన్న పార్టీని పట్టుకుని ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారని, జూబ్లీహిల్స్ ఎన్నికలో పార్టీ ఓడిపోతుందన్న భయంతో, ఆ తర్వాత తన పదవికి గండం ఉంటుందన్న ఆందోళన చెందుతూ, రేవంత్‌రెడ్డి చాలా కబారు వ్యాఖ్యలు చేస్తున్నరని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, పథకాలు పోతాయని బెదిరిస్తున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్‌ను పెట్టిందే తెలంగాణ ప్రజల కోసం అసలు బీఆర్ఎస్ పార్టీని పెట్టిందే తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం, తెలంగాణ ప్రజలను కన్న తల్లిలాగా చూసుకోవడం కోసమన్నారు. అలాంటి ఎకైక పార్టీకి అధినేత కేసీఆర్ అని పేర్కొ న్నారు. రాష్ట్రంలో వేటగాడి తీరు తలపిస్తోందని దుయ్యబట్టారు. వేటలో భాగంగా, ముందుగా గింజలు వేసి, ఆ పైన వల వేసి, పిట్టలు రాగానే పట్టుకుని పోతడు అని దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి.. ఎన్నికల సందర్భంగా మాట్లాడే మాటలు, ఇచ్చే హామీలు ఆ రకంగా ఉన్నాయి కాబట్టే, ఈ రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలన నిర్వాకం వల్ల ప్రజల్లో పెల్లుబికుతున్న వ్యతిరేకత, జూబ్లీహిల్స్‌లో ఎదురుకాబోతున్న వ్యతిరేత భయానికే, రకరకాలైన సర్కస్ ఫీట్లు చేస్తున్నాడు అని దుయ్యబట్టారు. కల్లుతాగిన కోతిలా ప్రవర్తిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి గురించి ఎన్నికల కమిషన్ దృష్టికి అనేక విషయాలు తీసుకువచ్చి, వారిపై చర్యలు తీసుకోవాలని కోరినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పల్లె రవికుమార్, రామచంద్రు నాయక్ పాటు పలువురు ముస్లిం నాయకులు సల్మాన్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది!

(మొదటి పేజీ తరువాయి)

నరేంద్రమోడీ ఛరిష్మా అని ప్రచారం చేసుకుంటారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అంటారు. ఎన్నికల తరవాత ఇవే ప్రకటనలు కొంచెం అటుఇటుగా ఉంటాయి. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఓటరు మహాశయుడు మరిచిపోలేదు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగాతాలను కూడా గమనిస్తూనే ఉన్నాడు. ఇక, సమయం వచ్చింది. రేవంత్ బుల్డోజర్ పాలనకు తమ సిరా చుక్కతో బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటర్లను బిఆర్ఎస్ కోరుతోంది. మరో నాలుగు రోజుల్లో జరగనున్న ఉప ఎన్నికలో హస్తం పార్టీ 30వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని సిఎం రేవంత్ ప్రచారం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలా పిలిచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయాలు సాధించారు. దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఇక మైనార్టీలు ఎక్కువగా ఉన్న జూబ్లీహిల్స్‌లో ఆ వర్గం ఓటర్లను ఆకట్టుకోవడానికి అజారుద్దీన్‌కుఅ త్యవసరంగా మంత్రి పదవి కట్టబెట్టారు. దీంతో వారి మద్దతు కొంత కాంగ్రెస్ సాధించిందనే చెప్పాలి. ఎంఐఎం కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం కలిసివచ్చే అంశం. ఓటర్లు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఓటేసే అవకాశాలున్నాయని బిజెపి, బిఆర్ఎస్ ఆశగా ఉన్నాయి. ఇదే సందర్భంలో బిఆర్ఎస్ సొంత సర్వేలతో హడలెత్తించే ప్రయత్నంలో ఉంది. ప్రతి సర్వేలోనూ కారు దూసుకుపోయినట్టు ఉందని చెబుతోంది. . జూబ్లీహిల్స్ ఓటర్లలో 48 శాతం మంది కేసీఆర్ పార్టీకి మద్దతు ప్రకటించగా.. కాంగ్రెస్‌కు 42శాతం, బీజేపీకి 9శాతం మంది ఓటేస్తారని ముందే చెప్పుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురనున్నట్టు సర్వే తేల్చిందని ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా?, కేసీఆర్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇక్కడ ఉత్పన్నం కానేకాదు. ఎందుకంటే ఇక్కడ ప్రభుత్వ అజమాయి షీయే ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీకి మాత్రమే ఉప ఎన్నికల్లో అనుకూలత ఉంటుంది. కాబట్టి కొంత అటుఇటుగా మాత్రమే మెజార్టీ ఉన్నా గెలుపు అవకాశాలు ఎక్కువగా అధికార పార్టీకి ఉంటుంది. ఇకపోతే ఇక్కడ ఎవరు గెలిచినా ప్రజలకు ఒరిగేదేమీ లేదు.

## టోపీ పెట్టుకునే రోజు వస్తే తల నరుక్కుంటా!

(మొదటి పేజీ తరువాయి)

మళ్లా చెబుతున్నా.. నేను అట్లాంటి పని చేయను. ఎందుకంటే నేను హిందువును. ఇతర మతాలను గౌరవిస్తా తప్ప కించపర్చను. ఒకవేళ టోపీ పెట్టుకునే పరిస్థితే వస్తే నా తల నరుక్కుంటా. టోపీ మాత్రం పెట్టను" కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బోరబండలో నిర్వహించిన సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై సంజయ్ మాటల తూటాలు పేల్చారు. "కాంగ్రెసోళ్లను చూస్తుంటే అనుమాన మొస్తుంది. వీళ్ల డీఎన్ఏను చెక్ చేయాల్సిందే..."అంటూ తనదైన శైలిలో సెటైర్లు వేశారు. దివంగత బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం వెనుక మాజీ మంత్రి కేటీఆర్ హస్తం ఉందంటూ సంచలన ఆరోపణలు చేశారు. "ఇది నా మాట కాదు. గోపీనాథ్ తల్లి చెప్పిన మాటనే చెబుతున్నా. సీఎం రేవంత్ రెడ్డికి ఏ మాత్రం పౌరుషమున్నా గోపీనాథ్ మరణంపై సమగ్ర దర్యాప్తు చేయించాలి. కేటీఆర్ ను బొక్కలో వేసి థర్డ్ డిగ్రీ విచారణ చేయాలి. అప్పుడే వాస్తవాలు బయటపడతాయి"అని వ్యాఖ్యానించారు. వేలాది మంది హాజరైన ఈ సభలో బండి సంజయ్ ఇంకా ఏమన్నారంటే...

మేం మీటింగ్ పెట్టుకుంటాం... ఎవరికెందుకు నొప్పి? అనుమతి ఇచ్చి రద్దు చేస్తారా. మీ పర్మిషన్ సంకలో పెట్టుకోండి. పాతబస్తీలోనే సభ పెట్టి సత్తా చూపినం... ఈ బోరబండ మాది. బరాబర్ సభ పెడతం. కాషాయ జెండాను రెపరెపలాడిస్తాం. కాంగ్రెసోళ్లు తురకోళ్ల లెక్క టోపీ పెట్టుకున్నరు. నమాజ్ పేరుతో డ్రామాలాడుతున్నరు. నేను అట్లాంటి పని చేయను. ఎందుకంటే నేను హిందువును. ఇతర మతాలను గౌరవిస్తా తప్ప కించ పర్చను. టోపీ పెట్టుకునే పరిస్థితే వస్తే తల నరుక్కుంటా. కాంగ్రెసోళ్లు అనుమానమొస్తుంది. వీళ్ల డీఎన్ఏను చెక్ చేయాల్సిందే... బండి సంజయ్ ను ఆపడం మీ తరం కాదు.. ఇది మీ అయ్య జాగీరా? కేసీఆర్ గడీలు బద్దలు కొట్టి ఫాంహౌజ్ కొట్టింది మేం.

కేసీఆర్ పెద్ద మూరుడు.. ఆయన కొడుకు ఇంకా మూరు?డు. ఈమధ్య జనతా గ్యారేజ్ డైలాగ్ కొడుతున్నడు. మూడేళ్ల తరువాత వాళ్ల అయ్య బయటకు వస్తడట. సీఎం అయితడు. జనం చస్తుంటే రాడు.. రైతులు అల్లాడుతుంటే రాడు. యాక్సిడెంట్స్ అయి జనం పోతుంటే రాడు... ఇగ సీఎం ఎక్కడైతడు? అసలు కేటీఆర్ కు తండ్రి సీఎం కావాలనే ఆశ లేనేలేదు....తండ్రిని పక్కకు తోసి ఎప్పుడెప్పుడు సీఎం కావాలని చూస్తున్నడు కేటీఆర్ కు వావి వరసల్లేవు. చిన్నా పెద్దా ముసలి ముతక అనే తేడా లేనే లేదు. హింస పెట్టిండు.. కల్వకుంట్ల కవిత.... అంతో ఇంతో తల్లిదండ్రులను మంచిగ చూసుకునేది ఆడపిల్లలే... మీ అన్న, మీ బావ, మీ బాబాయి కొడుకుతో జాగ్రత్త.... అప్పుడప్పుడు కేసీఆర్ దగ్గరకు వెళ్లి బాగోగులు చూసుకో...

ప్రజలు అల్లాడుతుంటే ఓదార్చింది మేం... రైతుల బాధను పంచుకుంది మేం.. ఈ రెండేళ్లలో కేసీఆర్, ఆయన కొడుకు ఎన్నడైనా వచ్చాడా? అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలిచ్చే తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు కనువిప్పు కావాలి. మాగంటి గోపీనాథ్ చావుకు కారణం కేటీఆరేనని ఆమె తల్లే చెబుతోంది. అందుకే నేను డిమాండ్ చేస్తున్నా. గోపీనాత్ మరణంపై విచారణ జరపాలి. రేవంత్ రెడ్డి... నీకు రోషం, పౌరుషం ఉంటే విచారణ జరపాలి. ట్విట్టర్ టిల్లును లోపలేసి థర్డ్ డిగ్రీ చేసి విచారణ జరపాల్సిందే. బోరబండలో కాంగ్రెస్ రెండేళ్లలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేశారా? రోడ్డు విస్తరణ చేయాలని ఇండ్లు కూల్చిన కాంగ్రెసోళ్లు... అక్కడ ఎంఐఎం షాపులు మాత్రం కూలగొట్టడం లేదు. విస్తరణ జరపడం లేదు. బీజేపీ అధికారంలోకి వస్తే బుల్డోజర్లు పెట్టి వాటిని కూల్చివేయిస్తా. ప్రజలంతా సమస్యలపై మాట్లాడాలని చెబుతుంటే.. బీఆర్ఎసోళ్లు మాత్రం ఖబరస్తాన్ కడతామని మాట్లాడుతున్నరంటే ఏమనాలి? కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లు దోచుకున్నరు. ఫార్ములా ఈ రేసు పేరుతో దండుకున్నరు. వాళ్లను ఓడిస్తే... పరిస్థితి మారిందా? ఏనుగులు తినేటోడు పోయి పీనుగలు పీక్క తినేటోడు వచ్చిండు

ప్రజలారా....ఎంఐఎం నాయకులు చైన్ స్నాచర్స్... వాళ్లతో జాగ్రత్త. వాళ్లతో జత కొడుతున్న కాంగ్రెసోళ్లు గెలిస్తే ఆడవాళ్ల మెడలో ఉన్న మంగళ సూత్రం కూడా గుంజుకుపోతారు జాగ్రత్త. 6 గ్యారంటీలను అమలు చేస్తామని మాట ఇచ్చిన తప్పిన సీఎం రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ లక్ష కోట్ల అవినీతిపై సీబీఐ విచారణ జరిపిస్తానన్న రేవంత్ రెడ్డి .... రూ.9 వేల కోట్ల అవినీతిపైనే విచారణ జరపాలని సీబీఐకి లేఖ రాసిండు. ఎవరిని కాపాడేందుకు లక్ష కోట్ల అవినీతిపై విచారణ అడగడం లేదు?

కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. దేశంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి దోచుకున్న పార్టీలు ఏవైనా ఉన్నాయంటే అవి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే. హైదరాబాద్ లో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందంటే అది మోదీ ప్రభుత్వం ఇస్తున్న నిధులేజ నేను సవాల్ చేస్తున్నా... హైదరాబాద్ అభివృద్ధిపై లెక్కా పత్రంతో చర్చించేందుకు మేం సిద్ధం. మేం అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే వాళ్లు మతం గురించి మాట్లాడుతున్నరు. వాళ్లవి లక్ష ఓట్లు మాత్రమే... మరి మన ఓట్లు 3 లక్షలు ఓట్లు. కానీ వాళ్ల ఓట్ల కోసం ఒవైసీ సంకనాకుతున్నరు. రావు వచ్చినా, రెడ్డి వచ్చినా మేం చెప్పినట్లు వినాల్సిందేనని ఒవైసీ చెప్పినా పౌరుషం లేని దద్దమ్మలు కాంగ్రెసోళ్లు

ఒక వర్గం ఓట్ల కోసం టోపీ పెట్టుకున్న రేవంత్ రెడ్డి ని చూస్తే సినిమా యాక్టర్ వేణుమాధవ్ గుర్తుకొచ్చిండు. రేవంత్ టోపీ పెట్టుకుంటే పక్కనే ఉన్న అజహరుద్దీన్ కూడా ఓట్ల బిచ్చగాళ్ల లెక్క చూసి నవ్వుతున్నడు. అజహరుద్దీన్ చేత వక్రతుండ అని గణేష్ మంత్రం చదవించే దమ్ముందా? నీకు దమ్ముంటే...ఒవైసీ సోదురులను భాగ్యలక్ష్మీ టెంపుల్ కు తీసుకుపోయి బొట్టు పెట్టించి అమ్మవారి పాట పాడించే దమ్ముందా? జూబ్లీహిల్స్ ఓటర్లరా... 30 శాతం ఓట్ల కోసం 70 శాతం ఓట్లను పక్కనపెట్టిన కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు బుద్ధి చెప్పండి.

హిందువులారా... మీరంతా ఓటు బ్యాంకుగా మారి మీ సత్తా చాటండి. ముస్లింల ఇండ్లకు పోయి మిక్సర్, గ్రైండర్, కుట్టు మిషన్లు ఇస్తూ దండం పెడుతున్నరు. హిందువులను మాత్రం పట్టించుకోవడం లేదు. రేవంత్ రెడ్డి 40 వేల బురఖాలను తెప్పించాడట. బురఖాలు వేయించి దొంగ ఓట్లు వేయించుకుని గెలవాలని చూస్తున్నడు. ఎన్నికల కమిషన్ ను కోరుతున్నా.... మీరు దొంగ ఓట్లపై నజర్ పెట్టండి. రాముడి వారుసులైన బీజేపీకి ఓటేయాలని జూబ్లీహిల్స్ ఓటర్లను కోరుతున్నా. 3 లక్షల మంది హిందూ ఓటర్లంతా ఒక్కటైతే ఎట్లా ఉంటదో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు రుచి చూపించండి

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను చూస్తుంటే నా రక్తం మరుగుతోంది. చార్మినార్ పై కాషాయ జెండా ఎగరేసేదాకా పోరాడతా. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ గెలిస్తే హిందువుల బతుకులు బర్బాద్ కాక తప్పదు. నిజామాబాద్ లో కానిస్టేబుల్ ను చంపిన రియాజ్. డీసీపీ చైతన్యపై దాడి చేసింది అన్సారీ. గోరక్షకుడు సోనూసింగ్ పై కాల్పులు జరిపింది ఇబ్రహీం. వీళ్లంతా ఎవరో మీకు తెలుసు. ఇప్పుడే ఇట్లుంటే... పొరపాటున మళ్లీ కాంగ్రెస్ గెలిస్తే హిందువుల పరిస్థితి ఎట్లుంటదో ఆలోచించండి. కాంగ్రెస్ గెలిస్తే మీ బతుకులు పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లే నవీన్ ఖాన్, సునీతా మేరీని గెలిపిస్తే మీ బస్తీలు ఖబరస్తాన్లు అవుతాయ్. బక్రీద్ వస్తే మీ గల్లీలన్నీ రక్తపుటేరులైతయ్. భారత్ ను ఇస్లాం దేశంగా మార్చాలని ఒవైసీ కుట్ర చేస్తుంటే... దేశాన్ని అగ్రరాజ్యంగా మార్చి వికసిత్ భారత్‌గా మార్చాలని మోదీ కష్టపడుతున్నడు. హిందూ రాజ్యం కావాలా? రామ రాజ్యం కావాలా? ఆలోచించండి.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలి : ఏఐవైఎఫ్

**వలిగొండ, నవంబర్ 06 (వార్త వేదిక సూర్య):** అఖిల భారత యువజన సమాఖ్య -ఏఐవైఎఫ్ జిల్లా సమితి పిలుపుమేరకు గురువారం వలిగొండ ,వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏఐవైఎఫ్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలిగొండ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సదుపాయం ఆసుపత్రిగా ఉన్నది. ఇందులో ఇద్దరు మెడికల్ డాక్టర్ లు ఉండాలి. ఉన్నది ఒకే డాక్టర్ అది కూడా దాదాపు 8 నెలలుగా డిప్యూటేషన్ పైన విధులు కొనసాగిస్తున్నారు. వాచ్ మెన్, అటెండర్ లేక ఇబ్బందులు పడవలసి వస్తుంది. వెంటనే పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని అన్నారు. కాంట్రాక్ట్ పద్ధతిలో ఉన్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని అన్నారు. అన్ని రకాల మందులు అందించాలని కుక్క, కోతి ,పాము కాటు వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని కోరుతూ, మెరుగైన డయాగ్నిస్ట్ పరికరాలను, బెడ్స్ పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ ,ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసిమాచారి, సుద్దాల సాయికుమార్, సహాయ కార్యదర్శి గుండెగాని నాగరాజ్, సలిగంజి కృష్ణకుమార్, సోమేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి డ్రగ్స్‌కు వ్యసనాలకు బానిసై యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

**కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ బి, సురేష్ బాబు**

**కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ ఎం, చిరంజీవి**

**కోరుట్ల నవంబర్ 06 (వార్తా వేదిక సూర్య):** సైబర్ జగ్రూక్త దివాస్ ప్రోగ్రామ్‌లో భాగంగా సైబర్ నేరాలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని కోరుట్లలోని పి.ఆర్.బి.ఎం జూనియర్ కాలేజీలో కోరుట్ల సీఐ బి సురేష్ బాబు , ఎస్ఐ ఎం చిరంజీవి, ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించి సుమారు 400 మంది విద్యార్థినీ





విద్యార్థులకు రోజు రోజు జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. రానున్న రోజుల్లో ఎవరు కూడా సైబర్ బారిన పడకుండా వారి డబ్బులు పోగొట్టుకోకుండా యువతను ఉద్దేశించి మాట్లాడారు భవిష్యత్తులో ఎవరైనా సైబర్ నేరాలకి బాధితులు అయితే వారు వెంటనే 1930 నంబర్ కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సిఐ సూచించారు యువత ఈ మధ్యకాలంలో గంజాయి డ్రగ్స్ లాంటి చెడు వ్యసనాలకీ బానిసలై వారి బంగారు భవిష్యత్తును, కోల్పోతున్నారని మత్తు పదార్థాలు తీసుకోవడం వలన జరిగే నష్టాలు అనర్థాల గురించి చాలా క్లుప్తంగా తెలియజేశారు.

## రాజకీయ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మౌన దీక్ష

**వలిగొండ, నవంబర్ 06 (వార్త వేదిక సూర్య):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం మిలటెంట్ ఉద్యమాలకు సిద్ధం కావాలని వలిగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం రాజకీయ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టారు. బీసీల ఉద్యమానికి రాజకీయాలకు అతీతంగా కలసి రావాలని వారు డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం తాడోపేడో




తేల్చుకోవడానికి బీసీ సోదరులు అవసరమైతే త్యాగాలకు సిద్ధపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి అధ్యక్షత వహించగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి గాజుల ఆంజనేయులు మెరుగు వెంకటేశం ఈర్లపల్లి ముత్యాలు, నానచర్ల రమేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ నాయకులు బొడిగె సుదర్శన్ సుద్దాల సాయికుమార్ బీసీ నాయకులు వేల్పుల యాద మల్లయ్య, నాన్నంచర్ల రమేష్ బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు ఉద్యమకారుడు జోగు అంజయ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ బిఎస్పి నాయకులు గుండు కృష్ణ గౌడ్ చేగురి అజయ్ పట్నం బాలయ్య పబ్బు స్వామి సేట్టయ్య, కొండూరు సత్తయ్య. తదితరులు పాల్గొన్నారు.





## పెండింగ్‌లో ఉన్న గీత కార్మికులకు చెల్లించాల్సిన 13 కోట్ల ఎక్స్‌గ్రేషియా బకాయిలను వెంటనే విడుదల చేయాలి


**- గీత పనివారాల సంఘం**

**జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య డిమాండ్**

**మోత్కూరు, నవంబర్ 06 (వార్త వేదిక సూర్య):** పెండింగ్‌లో ఉన్న కార్మికులకు చెల్లించాల్సిన 13 కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలని గీత పని వారాల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు ఈ మేరకు స్థానిక ఎక్సైజ్ కార్యాలయం ముందు మోత్కూరు మండల గీత పని వారల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎక్సైజ్ సి.ఐ. రవిచంద్ర రెడ్డి కి వినతి పత్రాన్ని అదేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ గీత వృత్తిలో ఆకాల మరణించిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియ 5 లక్షల నుండి 10 లక్షల వరకు , తాత్కాలికంగా గాయపడిన వారికి 2లక్షల రూపాయలు ఇవ్వాలని, మెడికల్ బోర్డు విధానం రద్దు చేసి, ప్రభుత్వ సివిల్ సర్జన్ పర్యవేక్షణలో సర్టిఫికెట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రతి సొసైటీకి టిఎఫ్టిలకు గ్రామాల పునాదిగా వన పెంపకాలకు 560 జీవో ప్రకారం 5 నుండి 10 ఎకరాలు ప్రభుత్వ భూమిని ఇవ్వాలన్నారు. ఈ వనపెంపకాన్ని మూసీ గోదావరి నది సమీపంలో వన పెంపకం పెంచడం ద్వారా వృత్తి పర్యావరణం కాపాడుతుందని, ప్రమాదవశాత్తు గీత కార్మికుడు మరణించినట్లయితే అతని సతీమణికి వెంటనే పెన్షన్ ఇవ్వాలని, గీత వృత్తిదారుల కుటుంబాలకు ప్రభుత్వ పథకాలను వృత్తి పునాదిగా వర్తింపజేయాలని కోరారు. గీత కార్మికుల కుటుంబాలకు చెందిన విద్యార్థులకు విద్యా, వైద్య ,గృహ వసతి, విదేశీ విద్యను అభ్యసించుటకు కావాల్సిన ఆర్థిక సహ కారం అందించాలన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, గీత పని వారల సంఘం జాతీయ అధ్యక్షుడు, రెండుసార్లు నల్లగొండ పార్ల మెంట్ సభ్యులుగా ఎన్నికై పేద ప్రజల కోసం నిరంతరం పనిచేసిన దివంగత బొమ్మగాని ధర్మ బిక్షం జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చడంతో ఆయన విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని అంజయ్య డిమాండ్ చేశారు. అదే విధంగా ధర్మ బిక్షం జయంతి,వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, భువనగిరి మండలం నందన గ్రామంలో నీరా పరిశ్రమను వెంటనే ఏర్పాటు చేయాలని అంజయ్య కోరారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఎడ్ల నరేష్ ,గీత సొసైటీ అధ్యక్షులు బీసు సత్తయ్య, పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు బీసు సత్యనారాయణ, గీత సంఘం జిల్లా నాయకులు అన్నెపు వెంకట్, పులకరపు మల్లేష్ ,బీసు మధు గౌడ్, బోయిని ఉప్పలయ్య బీసు రాములు ,బొమ్మగాని ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లలను కల్పించాలని మహాత్మ జ్యోతిరావు పూలేకు బీసీ జేఏసీ నాయకులు వినతి

**మోత్కూరు, నవంబర్ 06 (వార్త వేదిక సూర్య):** బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వమే డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం నాడు స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి మండల బీసీ జేఏసీ నాయకులు వినతి పత్రాన్ని చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు దాటిన చట్టసభలలో జనాభా థమాషా అనుగుణంగా బీసీలకు రిజర్వేషన్ లేక పోవడం వల్ల విద్యా ,ఉద్యోగాల ,రాజకీయ రంగాలల్లో వెనకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు దశాబ్దాలుగా బీసీ రిజర్వేషన్ల కై మేమెంతో మాకు అంతా వాటా కావాలని బీసీ సంఘాలు అనేక నిరసన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అగ్రవర్ణాల కులాలకు చెందిన వారు అడగకముందే (ఏలాంటి నిరసనలు దీక్షలు



చేయకుండానే ) తక్కువ శాతం ఉన్న అగ్రకులాలకు ఈ.డబ్ల్యూ.ఎస్ తీసుకువచ్చి బీసీల పొట్ట కొట్టాలని పార్లమెంట్ లో బిల్లు పాస్ చేశారని ఆరోపించారు. దేశంలో 57 శాతానికి పైగా ఉన్న బీసీలకు రిజర్వేషన్ పెంచడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ఏంటో చెప్పాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9 అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బీసీలకు వాట దక్కేవరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కలిమెల నర్సయ్య, ఎడ్ల నరేష్, అన్నెపు వెంకట్, బొమ్మగాని ఉప్పలయ్య, చాపల అంజయ్య ,బీసు సత్తయ్య, బోయిని ఉప్పలయ్య, పులకరపు మల్లేష్ , సత్య నారాయణ, గొలుసుల యాదగిరి ,బత్తిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమాయకుల ప్రాణనష్టానికి బాధ్యత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే

**- రాజేంద్రనగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆవేదన**

**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 06 (వార్త వేదిక సూర్య):** మొన్న సోమవారం ఉదయం మీర్జాగూడ గ్రామంవద్ద నేషనల్ హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్‌టీసీ బస్సును టిప్పర్ లారీ ఢీకొనడంతో 19 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ దుర్ఘటన తెలంగాణ రాష్ట్రానికే కాకుండా దేశమంతటినీ కలచివేసిందని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా స్పందించి మరణించిన వారికి, గాయపడిన వారికి కేంద్ర ప్రభుత్వం ఎక్స్గ్రేషియా సాయం ప్రకటించారన్నారు.

సంఘటన జరిగిన వెంటనే ఉదయం 5 గంటలకు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్వయంగా సంఘటన స్థలానికి చేరుకొని, ఆసుపత్రిలో గాయపడిన వారిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ సందర్భంలో అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారని తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి 2017లోనే ఈ రహదారి ప్రమాదకర పరిస్థితిని గుర్తించి దీన్ని నేషనల్ హైవేగా



గుర్తించేందుకు కృషి చేసిన నాయకుడు అని గుర్తుచేశారు. ప్రస్తుత పరిస్థితులకు గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్యమే ప్రధాన కారణం అని ఆయన పేర్కొన్నారు.

పదేళ్లపాటు బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నా రహదారి సురక్షతపై చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని అన్నారు. ప్రమాదంలో కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధితులు కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆవేదన వ్యక్తం చేశారని తోకల శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఇక నిన్న మాజీ మంత్రి కార్తీక్ రెడ్డి నిర్వహించిన మీడియా సమావేశంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. “సంస్కారం ఉన్న మనిషి మాట్లాడే పదజాలం ఇది కాదు. ఇంతమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భంలో రాజకీయ విమర్శలు చేయడం దురదృష్టకరం,” అని తెలిపారు. “రాజకీయాలు మాట్లాడటం తప్పు కాదు, కానీ బాధ్యత ఎవరికి ఉందో చెప్పాలి. ఒక మచ్చలేని నాయకుడిని విమర్శించడం సిగ్గుచేటు,” అని వ్యాఖ్యానించారు..చివరిగా ఆయన ప్రశ్నిస్తూ, “గత 40 ఏళ్లుగా మీ కుటుంబమే ఈ జిల్లాను పాలిస్తోంది. మీ తల్లి గారే ప్రతినిధ్యం వహించారు. అయితే ఈ రహదారి పరిస్థితికి బాధ్యత ఎవరిది?” అని ప్రశ్నించారు.




## గీతపనివారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- ఎర్ర రమేష్ గౌడ్ డిమాండ్**

**రామన్నపేట, నవంబర్ 6 (వార్తా వేదిక సూర్య):** గీత పనివారల కు చెల్లించాల్సిన 13 కోట్ల ఎక్స్ గ్రేషియో బకాయిలను వెంటనే విడుదల చేయాలని గురువారం రామన్నపేట మండల కేంద్రంలోని యంఆర్ఓ ఆఫీసు ముందు రామన్నపేట గీత పని వారలసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ, గీత వృత్తిలో చనిపోయిన కుటుంబాలకు ఎక్స్గ్రేషన్ 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఇవ్వాలని, తాత్కాలికంగా గాయపడిన వారికి రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని, మెడికల్ బోర్డు విధానం రద్దు చేయాలని, ప్రభుత్వ సివిల్ సర్జన్ పర్యవేక్షణలో సర్టిఫికెట్లు అందజేయాలని, ప్రతి సొసైటీకి టిఎఫ్టిలకు గ్రామాల పునాదిగా వనం పెంపకాలకు 560 జీవో ప్రకారం ఐదు నుండి పది ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వాలని, ప్రమాదవశాత్తు గీత పనివారలు చనిపోయినట్లయితే అతని భార్యకు వెంటనే పెన్షన్ ఇవ్వాలని, 50 ఏండ్లు నిండిన గీత వృత్తిదారులు ఫించను వెంటనే మంజూరు చేయాలని, గీతపనివారల కుటుంబాలకు ప్రభుత్వ పథకాలను వృత్తి పునాదిగా వర్తింపజేసి విద్యా వైద్య గృహ వసతి, విదేశీ విద్యను అభ్యసించుటకు కావలసిన ఆర్థిక సహకారం అందించాలని బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేయాలని బడుగు బలహీన వర్గాల కోసం జీవితం అంకితం చేసిన ప్రఖ్యాత స్వాతంత్ర సమరయోధుడు మూడుసార్లు యంఎల్ఏ గా, రెండుసార్లు పార్లమెంటు సభ్యులుగా ఉండి దివంగతులైన కీర్తిశేషులు బొమ్మగాని ధర్మ బిక్షం జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని, ట్యాంకు బండ్ పై హైదరాబాదు నగరంలో కంచు విగ్రహం ఏర్పాటు చేయాలని, జయంతి వర్ధంతులను ప్రభుత్వం నిర్వహించాలని, భువనగిరి మండలం నందన గ్రామంలో నీరా పరిశ్రమను వెంటనే ఏర్పాటు చేయాలని.

ప్రతి మండలంలో నీరా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ యంఆర్ఓ కి మెమో రాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, గీతపని వారల సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, కొమ్మాయి గూడెం గీతపనివారల నాయకులు బాలగోని నర్సింహ్మా, బత్తుల సత్తయ్య, చెరుకు శివరాజ్, నోముల వెంకటేశ్, కూనూరు నర్సింహ్మా, పల్లె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో నిరంతరం విద్యుత్ సరఫరా

**జిల్లా విద్యుత్ అధికారి బి.సుదర్శనం**

**కోరుట్ల, నవంబర్ 06 (వార్తా వేదిక సూర్య):** వేసవికాలంలో వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలనే సంకల్పంతో నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు జగిత్యాల జిల్లా విద్యుత్ అధికారి బి. సుదర్శనం అన్నారు. కోరుట్ల పట్టణంలోని కల్లూర్ రోడ్ లో ఉన్న 33/11కేవీ సబ్ స్టేషన్ లో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నూతన 8ఎంవీఏ సామర్థ్యం గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్




ను జిల్లా విద్యుత్ అధికారి బి. సుదర్శనం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఇ సుదర్శనం మాట్లాడుతూ ఇందుకు గాను ఏర్పాట్లు కొరకు విద్యుత్ శాఖ సుమారు రూపాయలు 95 లక్షలు వెచ్చించిందని తెలిపారు. దీంతో రాబోయే వేసవికాలంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో అంతరాయాలు లేని విద్యుత్ అందించడం సులభతరం అవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డివిజన్ ఇంజనీర్ మధుసూదన్, జగిత్యాల టెక్నికల్ డివిజనల్ ఇంజనీర్ గంగారాం, ఎంఆర్ టీ డివిజన్ ఇంజనీర్ గోపికృష్ణ, కోరుట్ల ఏడీఇ బిప్పరాతి రఘుపతి, ఏఇ సల్వాజి శ్యామ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

- ముత్తిరెడ్డిగూడెం ప్రధాన రహదారిపై ఘటన
- ఢీకొట్టి పరారైన కారు
- అందుబాటులో లేని అంబులెన్స్
- 108 సేవలపై పలు విమర్శలు
- అంబులెన్స్ సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలంటున్న స్థానికులు








**యాదాద్రిభువనగిరి/మోటకొండూరు(వార్త వేధిక సూర్య): (జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గుర్రాల నాగరాజు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోనీ ప్రధాన రహదారిపై కింగ్స్ దాబా ఆవరణలో మోత్కూరు వైపు నుండి రాయగిరి వైపు కి వస్తున్న కారు ఒక బైక్‌ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికులు గమనించి అంబులెన్స్‌కి సమాచారం ఇవ్వగా అంబులెన్సు అందుబాటులో లేకపోవడంతో గాయాలైన వ్యక్తిని చికిత్స నిమిత్తం కారులో భువనగిరి ఆసుపత్రికి తరలించారు. గాయాలైన వ్యక్తి ముత్తిరెడ్డిగూడెం వాసి కాటిక వెంకన్న (33)గా స్థానికులు గుర్తించారు.

### ఢీకొట్టిన కారు పరార్

ప్రమాదం జరిగిన చోటులో ప్రధాన రహదారిలో మోత్కూరు నుండి రాయగిరికి వెల్లె దారిలో ఎడమ వైపున ఇంకో చిన్న బాట ఉంది హా బాట గ్రామాల్లోని పలువురు పొలాలకు దారి అలాగే ఇటీవలి వడ్ల కొనుగోలు కేంద్రం కూడా అక్కడ సైడ్ లో ఏర్పాటు చేశారు. ప్రమాదానికి గురైన వ్యక్తి వ్యక్తిగత పనుల నిమిత్తం అటు సైడ్ వెల్లి మళ్ళీ తిరిగి ఉర్లోకి రావడానికి బైక్ వస్తున్నాడు. అతను చిన్న బాట నుండి కుడి వైపుకి మళ్ళీ ఊరిలోకి వస్తున్న సమయంలో మోత్కూరు వైపు నుండి రాయగిరి వైపు కి వస్తున్న కార్ బైక్ నీ ఢీకొట్టింది.ఘటన జరిగిన సమయంలో అక్కడ ఎవ్వరూ లేకపోవడంతో కార్ నడిపిన వ్యక్తి కొద్ది సేపు మాత్రమే ఆగి పరారయ్యాడు అని స్థానికులు తెలిపారు. దూరం నుండి చూసిన స్థానికుల సమాచారం ప్రకారం తెలుపు రంగు షిఫ్ట్ కార్ ఈ ప్రమాదానికి కారణం అని తెలిపారు.

### అందుబాటులో లేని అంబులెన్స్

ప్రమాదం జరిగిన కొద్ది సేపట్లోనే స్థానికులు అంబులెన్సుకి కాల్ చేయగా వారు మీ లోకల్ వారికి సమాచారం ఇస్తున్నాం అని ఛాల సేపు కాల్ హోల్డ్ పెట్టారు. తరువాత అందుబాటులో అంబులెన్సు లేదని నిర్లక్ష్యపు సమాధానం చెప్పి ఇతర వాహనం ఉంటే చూస్కోండి అని ఉచిత సలహాలు ఇవ్వడం గమనార్హం. గతంలో కూడా ప్రమాదం జరిగిన ఛాల సేపటికి అంబులెన్సు వచ్చిన సంఘటనలు కూడా ఉన్నాయి.ప్రజా శ్రేయస్సు, ప్రమాదాల నుండి ప్రజల రక్షణ కోసం నాటి రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటు 108 సేవలు ఇప్పటి కొనసాగు తున్న నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి స్థాయిలో సేవలు అందివ్వలేకపోతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.ముఖ్యంగా రాయగిరి మోత్కూరు ప్రధాన రహదారిపై ప్రమాదాలు తరచుగా జరుగుతూ ఉంటాయి.

కాబట్టి ఇక్కడికి ఎప్పుడు అంబులెన్సు సేవలు అందుబాటులో ఉండేలా, అధికారులు,ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని స్థానికులు వాహన దారులు కోరుతున్నారు.

# సెలవు రోజుల్లో కూడా వస్తాకొండూరు నుండి జేబీఎస్‌కు బస్ సౌకర్యం కల్పించాలి

## సుద్దాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ




**గుండాల, నవంబర్ 06 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండ కొత్తపల్లి గ్రామం నుండి జేబీఎస్ సికింద్రాబాద్ స్టేషన్ కు వయా సుద్దాల బ్రాహ్మణపల్లి బస్ సర్వీసును సెలవు దినాల్లో కూడా కొనసాగించుటకు యాదగిరిగుట్ట డిపో మేనేజర్ మురళీకృష్ణ గారిని కలసి వినతి పత్రం అందజేసిన సుద్దాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గుండాల మండల వివిధ గ్రామాల ప్రజలు వారి యొక్క ప్రజా రవాణా సౌకర్యార్థం రోజు నడిచే బస్ సౌకర్యం సెలవు రోజుల్లో కూడా కొనసాగించాలంటూ గుండాల మండలం సుద్దాల బ్రాహ్మణపల్లి గ్రామాల నాయకుల ఆధ్వర్యంలో గుట్ట మేనేజర్‌గారికి వినతి పత్రం అందజేసి బస్ అసౌకర్యం వల్ల కలిగే ఇబ్బందులను ఇబ్బంది పడుతున్న ప్రజలను విద్యార్థులను ఉద్దేశించి బస్సును సెలవు దినాల్లో కూడా కొనసాగించాలని విజ్ఞప్తి అందజేశారు. ఈ కార్యక్రమంలో సుద్దాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ గూడ ఉపేంద్ర రవీందర్ గౌడ్ తాజా మాజీ సుద్దాల గ్రామ పంచాయతీ కోఆప్షన్ సభ్యులు దంతూరి మల్లయ్య గౌడ్, తాజా మాజీ వార్డు సభ్యులు జంపాల భవ్య సోమన్న,మరియు బ్రాహ్మణ పల్లి బండారు సత్తయ్య, తదితర నాయకులతో కలిసి విజ్ఞాపన పత్రాన్ని డిపో మేనేజర్ కృష్ణ మురళి గారికి అందజేశారు.

# పాత విధానం ప్రకారమే పత్తిని కొనుగోలు చేయాలని రైతులు రాస్తారోకో




**మోత్కూరు(వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం పత్తి కోనుగోలు పై అమలు చేస్తున్న కఠిన నిబంధనల కారణంగా పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం అనాజీ పురం లో ఉన్నటువంటి పత్తి మిల్లు ఎదుట రహదారిపై రైతులు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. .ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పత్తిలో తేమ శాతం స్వల్పంగా పెరిగిందని, ఈ కారణాలను చూపిస్తూ సీసీఐ అధికారులు కొనుగోలు నిలిపివేశారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు . సాధారణంగా 12 శాతం లోపు తేమశాతం ఉన్న పత్తిని కొనుగోలు చేయాలనే నిబంధనను అమలు చేస్తుండగా, ఇప్పుడు 18 శాతం వరకూ చూపిస్తూ పత్తిని తిరస్కరిస్తున్నారని అన్నారు. ఈ పత్తి కొనుగోలు సమయంలో, కిసాన్ యాప్ బుకింగ్ వ్యవస్థలో కూడా సమస్యలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. స్లాట్ బుకింగ్ చేసిన తర్వాత కనీసం రెండు నుండి మూడు రోజుల వరకు వ్యాలిడిటీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు..పత్తి ప్రారంభంలో పాత విధానంలో సీసీఐ అధికారులు తేమ శాతాన్ని బట్టి ధరలో కోతలు విధించి పత్తి కొనుగోలు చేసేవారని, ప్రస్తుతం ఇష్టానుసారంగా తిరస్కరిస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక తహశీల్దార్ పి.జ్యోతి, మోత్కూరు ఇన్స్పెక్టర్ సి. వెంకటేశ్వర్లు, సీసీఐ ఇన్‌చార్జ్ అరవింద్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు జరుగుతుందని అన్నారు. . రైతులు తమ పత్తి ని తప్పనిసరిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసిన, నిబంధన ప్రకారం మ్యాచర్ ఉంటే కొనుగోలు చేయడం కుదరదని, సీసీఐ కొనుగోలు ఇన్చార్జ్ రవీందర్ తెగేసి చెప్పడంతో రైతులు వెనుతిరిగారు.

ఈ సందర్భంగా పి ఏ సి ఎస్. చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు రైతుల పక్షాన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే రైతులు నష్టాలను చవిచూస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా పత్తి కొనుగోలుపై కేంద్ర ప్రభుత్వం రైతుల అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు.





# జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం


## మైనంపల్లి హనుమంతరావు : సోమాజిగూడ ఎల్లారెడ్డి గూడలో ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం

**హైదరాబాద్/వార్త వేధిక సూర్య:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్ కుమార్ యాదవ్ గెలుపు కొరకు సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డి గూడాలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం 282 బూత్ ఇంచార్జ్ పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో హనుమాన్ టెంపుల్ ఏరియా,నల్లపోచమ్మ గుడి ఏరియా, లా కాలేజ్ ఏరియా సంజయ్ గాంధీనగర్ పిజిఆర్ విగ్రహం ఏరియాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల లోనే పేద ప్రజలకు లబ్ధి చెందే విధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 500 రూపాయల వంటింటి గ్యాస్ సిలిండర్, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల వరకు పెంపు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముఖ్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి నూతనంగా వ్యవహారాలు చేసుకున్న దంపతులకు రేషన్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్న ఎంతోమంది పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేసి అలాగే రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్నబియ్యం అందిస్తూ ఇందులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలతో పేద ప్రజలకు సొంతిల్లు నిర్మాణం చేయిస్తూ బస్తీలలో సిసి రోడ్లు సిసి మురికి కాలువలు వీధిలైట్లు కమ్యూనిటీ హాల్ అనేక విధాలుగా అభివృద్ధి పరుస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని నవీన్ యాదవ్ చెయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది.

# రాజేంద్రనగర్ 'ఇందిర మహిళా శక్తి' కార్యక్రమం

## 200 మంది మైనారిటీ మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా కుట్టు మిషన్ల పంపిణీ

**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 06 (వార్త వేదిక సూర్య):** మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న 'ఇందిర మహిళా శక్తి' కార్యక్రమంలో భాగంగా, గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 200 మంది







మైనారిటీ మహిళలకు స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా ఈ పంపిణీ చేశారు. నియోజకవర్గంలో పేదరికంలో ఉన్న మైనారిటీ మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు, తద్వారా ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఈ కుట్టు మిషన్ల పంపిణీ ఎంతగానో ఉపకరిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు వృత్తి నైపుణ్యాలను పెంచి, సొంత కాళ్లపై నిలబడేలా ప్రోత్సహిస్తున్నాం. ఈ 200 కుట్టు మిషన్లు మైనారిటీ మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతాయి. ప్రతి మహిళా ఆర్థికంగా స్థిరపడాలి అన్నదే మా ప్రభుత్వ లక్ష్యం," అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫేర్ అధికారి నవీన్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.




# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో అవగాహన సదస్సు

**రామన్నపేట, నవంబర్ 6(వార్తా వేదిక సూర్య):** రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జరీనా అధ్యక్షతన గురువారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రామన్నపేట ఎక్సైజ్ ఎస్ఐ శంకర్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడి ఆరోగ్యం



పాడు చేసుకోవద్దని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత కలిగి ఉండాలని అన్నారు. ఇప్పుడు ఉన్న సమాజం మార్పు రావాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతుగా వారు మారి, పక్క వారిని మార్చే విధంగా ఉండాలని తెలిపారు. చెడు అలవాట్ల వల్ల కుటుంబాలు రొడ్డుపాలు చేయవద్దని, తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకునే ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రహీమున్నిస, సిబ్బంది హెడ్ రావుజీ, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష దీపోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల, నవంబర్ 06 (వార్త వేదిక సూర్య):** కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని వాల్గొంట గ్రామంలో పురాతన శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆల యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నిన్న జరిగిన లక్ష దీపోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జువాడి కృష్ణారావుతో పాటు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్ఈడి మహిపాల్ రెడ్డి జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిగా చేపట్టిన వెంకటేశ్వర్ రెడ్డికి ఆత్మీయ సన్మానం చేసిన ప్రజా ప్రతినిధులు

**మోత్కూరు, నవంబర్ 06 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు వ్యవసాయ మార్కెట్ నూతన కార్యదర్శి గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జొన్న గడ్డల వెంకటేశ్వర్ రెడ్డి కి స్థానిక ప్రజా ప్రతినిధులు గురువారం నాడు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో



ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్, వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, సిబ్బంది సజ్జనం పాండు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రధానమంత్రి పసల్ బీమా పథకాన్ని వర్తింప చేయాలి



**అడ్డగూడూర్, అక్టోబర్ 6(వార్త వేదిక సూర్య):** ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వర్తింపజేయాలని బిజెపి అడ్డగూడూరు మండల పార్టీ తరఫున మండల పార్టీ అధ్యక్షులు నానుబోతు సైదులు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అతివృష్టి అనావృష్టి వాతావరణం లో ఏర్పడినప్పుడు రైతంగం నష్టపోకుండా ఉండడానికి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ఏర్పాటు చేయగా సగం వాటా కేంద్ర ప్రభుత్వం. సగం వాటా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సింది ఉండగా వాటా చెల్లించకపోవడం వల్లనే రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలుకానందున రాష్ట్ర రైతంగ మంతా వరుస వర్షాలతో నష్టపోయారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం వాటా చెల్లించలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు.

దేశానికి అన్నం పెట్టే రైతంగం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం దళారులకు కాంట్రాక్టర్లకు ప్రభుత్వ సొమ్మునంత వారికి దోచిపెడుతున్నారని ఆరోపించారు రైతంగానికి రాష్ట్ర ప్రభుత్వం కనీసం యూరియా ముందస్తు నిల్వ చేసే పరిస్థితిలో ప్రభుత్వం లేదంటే ప్రభుత్వ పెద్దలు సిగ్గుపడాలని అన్నారు ఇప్పటికైనా రైతాంగానికి ఆదుకోవడానికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వాటా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకు చెల్లించి అతివృష్టి అనావృష్టి పరిస్థితుల నుండి రైతులను ఆదుకోవాలని కోరారు.



## గీత కార్మికుల పెండింగ్ ఎక్స్‌గ్రేషియా విడుదల చేయాలి

**గీత పనివార సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ**

**మోటకొండూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా వినతిపత్రం అందజేత**

మోటకొండూరు(వార్త వేధిక సూర్య): తెలంగాణ రాష్ట్రంలో గీతా కార్మికులకు చెల్లించవలసిన 13 కోట్ల ఎక్స్గ్రేషియా బకాయిలు విడుదల చేయాలని గీతా పనివార సంఘం రాష్ట్ర కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. గీత పనివారి సంఘం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికులకు వృత్తిరక్షణ వృత్తిదారులకు సంక్షేమ ఆధునీకరణ కు వన పెంపకానికి పది ఎకరాల భూమి ఇవ్వాలని ,మెడికల్ బోర్డు విధానం రద్దుచేసి గీత కార్మిక రక్షణ కల్పించాలని. సేఫ్టికిట్స్ అందజేయాలని, గీతా వృత్తిలో మరణించిన కార్మికులకు ఎక్స్గ్రేషియా 5 లక్షల నుండి 10 లక్షల పెంచాలని, గీత కార్మికులకు బైకులు ఇవ్వాలని, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం తాసిల్దార్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గీత పనివారి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గాదగాని మాణిక్యం ,మండల అధ్యక్షులు పల్లె వెంకన్న, మండల కమిటీ సభ్యులు గడ్డం అంజయ్య, పల్లె వెంకన్న ,తాళ్లపల్లి వెంకటయ్య, సుధాగాని వెంకన్న ,నరసింహులు ,ఎరుకల చంద్రయ్య ,పల్లె శీను,బీస నరసయ్య, గడ్డం రమేష్ ,నల్ల మాస అంజయ్య ,గడ్డం శీను తదితరులు పాల్గొన్నారు.

## పీ ఏ పల్లి-గుడిపల్లి మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన సిసి బ్యాంక్ చైర్మన్ తెర మణిపాల్ రెడ్డి

దేవరకొండ, నవంబరు 6(వార్త వేదిక సూర్య): పి ఏ పల్లి,గుడిపల్లి, ఘనపురం ,అంగడిపేట గ్రామాలలో వడ్ల కొనుగోళ్లు కేంద్రాలను గురువారం రోజున పిఎసిఎస్ చైర్మన్ తీర మణిపాల్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ తేరా మణిపాల్రెడ్డి ,మాజీ ఎంపీపీ వంగాల







ప్రతాపురెడ్డి దేవరకొండ మాజీ మార్కెట్ వైస్ ఛైర్మెన్ ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూతం సైదులు కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు కుక్కల గోవర్ధనరెడ్డి, తేరా సత్యంరెడ్డి ,వడ్లపల్లి చంద్రారెడ్డి,సముద్రాల పరమేష్,రామలింగం యాదవ్ తోటకూరి సత్తయ్య యాదవ్ ఎండి ఖాజామియా, జంగాల్ రెడ్డి మరియు పి ఏ సి ఎస్ సెక్రటరీ మద్దిమడుగు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పదోవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేత

**బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్**

దేవరకొండ, నవంబర్ 6 (వార్త వేదిక సూర్య): చందంపేట మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బి ఆర్ ఎస్



దేవరకొండ నియోజకవర్గ నాయకులు నాయక్ వడ్త్య రమేష్ నాయక్ ఆధ్వర్యంలో సాయంత్రం స్టడీ అవర్స్‌లో విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

**దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో**

## జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు

దేవరకొండ, నవంబర్ 6 (వార్త వేదిక సూర్య): జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతకి మద్దతుగా బోరబండ డివిజన్ లో



వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు నేడు బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. నూతనంగా బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

దేవరకొండ, నవంబర్ 6 (వార్త వేదిక సూర్య): హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని జోహార్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి మద్దతుగా నేడు జోహార్ నగర్‌లో దేవరకొండ ఓటర్లతో ముచ్చటించి, నవంబర్ 11వ తేదీన జరగబోయే ఎన్నికల్లో సీరియల్



నెంబర్ 02పై ఉన్న చేతి గుర్తుపై మీ అమూ ల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లని అభ్యర్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్..

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, నవంబర్ 06 (వార్త వేదిక సూర్య): కోరుట్ల నియోజకవర్గంలో వివిధ కారణాలవల్ల మరణించిన బాధిత కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జుగాడి కృష్ణారావు గురువారం పరామర్శించారు కోరుట్ల పట్టణానికి చెందిన ఎల్లుట్ల కృష్ణ ఇటీవల వినాయక విగ్రహాల వద్ద జరిగిన విద్యుత్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఈరోజు మరణించాక ఆసుపత్రికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించి విద్యుత్ ఉన్నతాధి కారులతో మాట్లాడి తగిన విధంగా కుటుంబానికి సహాయం చేయాలని కోరారు కోరుట్ల మండలంలోని జోగినపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షురాలు దూలూరి గంగరాజు రాజేశం అత్త దూలూరి నర్సవ్వ అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామానికి చెందిన సాదుల శేఖర్ మృతి చెందగా ఆ



కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి త్వరలో ఆపద్బంధు పథకం కింద ఆ కుటుంబానికి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు ఇదే గ్రామానికి చెందిన ఎలేటి రాజారెడ్డి మృతిచెందగా ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు నడికుడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మీసాల లక్ష్మి ఇటీవల మృతి చెందాక కుటుంబాన్ని అలాగే ఇటీవల మృతి చెందిన నోముల రాజలింగం కుటుంబాన్ని పరామర్శించారు వీరితో పాటు మండలంలోని బాల్కొండ పాతదామరాజు పల్లి గ్రామాలలో వివిధ కారణాల వల్ల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల ప్రభాకర్ ఏలేటి మహిపాల్ రెడ్డి తేలు రాజ్ కుమార్ పూతవని శంకర్ మాజీ సర్పంచ్ దుద్దులూరి నర్సింలు బిట్కు రాజు ముద్దం రాజేందర్ రెడ్డి ఎండి జమాల్ గడ్డం లేకపోతే రెడ్డి గడ్డం శ్రీధర్ రెడ్డి సోమ నాగార్జున రెడ్డి మిల్క రాజారెడ్డి గోసంగి బసవప్ప నారాయణ రెడ్డి ఏనుగు రాజారెడ్డి మైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## జననివాసాల మధ్యలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయొద్దని ఎక్సైజ్ సిఐ, మున్సిపల్ కమీషనర్ లకు వినతి

మోత్కూరు, నవంబర్ 06 (వార్త వేదిక సూర్య): మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో జననివాసాల మధ్యలో మద్యం దుకాణాలను ఏర్పాటు చేయొద్దని స్థానికులు (ఇరు పక్కల గృహ యజమానులు) గురువారం నాడు స్థానిక ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ( సి.ఐ) రవిచంద్ర రెడ్డి మున్సిపల్ కమీషనర్ సతీష్ కుమార్ లకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం దుకాణాలు జన నివాసాల మధ్య ఉండటంవల్ల మద్యం ప్రియులు మహిళలు, చిన్నారులపై అసభ్యకరంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

దీనికి తోడు మద్యం దుకాణాలను ముందు వాహనాలు ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేస్తున్నారని, తద్వారా తరచుగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. ఈ మద్యం దుకాణాలు జననివాసాల ఉండడంతో గృహ యజమానులు ప్రశాంతత కోల్పోతున్నారన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇటీవల స్థానిక ఆర్.ఎస్.మద్యం దుకాణంలో షాట్ సర్క్యూట్ గురైందని ఎక్సైజ్



సి.ఐ, మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.. ఇప్పటికైనా జన మాసం మధ్య దూరంగా పద్యం దుకాణాలను ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కోరగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, గృహ



యజమానులు బీసు రాములు, హజరి చందర్ రావు, బీసు మధు, ఎడ్ల నరేష్ కలిమెల నర్సయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, మన్నె అంజయ్య , ముత్తినేని రాజేష్ ,బొమ్మగాని ఉప్పలయ్య , గొలుసుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలి : బిజెపి

మోత్కూరు, నవంబర్ 06 (వార్త వేదిక సూర్య): ఇటీవల అకాల కురిసినట్టువంటి భారీ వర్షాలకు వరి, పత్తి నీటిలో మునిగి మండల రైతులందరికీ తీవ్ర నష్టం వాటిల్లిందని,, ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం దేశం మొత్తం అమలైవుతున్న రాష్ట్రంలో ఎందుకు అమలు చేయడం లేదని భాజపా మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ ప్రశ్నించారు. గురువారం నాడు ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ పథకాన్ని అమలు చేయక, రైతులను ఆదుకోలేక పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారనీ. దాంతో అప్పులపాలై మనోవేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని



ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో అన్నం పెట్టే రైతులకు ముందు చూపుతోనే రైతుల శ్రేయస్సు కొరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం. పథకాన్ని అమలు చేయకుండా రైతుల ఆత్మహత్యలకు కారణ మౌతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై ఏమాత్రం అభిమానం ఉన్న రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకాన్ని పకడ్బందీగా (పటిష్టంగా) అమలు జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతుకు తక్షణమే ఎకరానికి 50,000 చొప్పున నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆయన వెంట జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి ,భీముని తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులకు నష్టం చేసే సిసిఐ నిబంధనలు ఎత్తివేయాలి

**- సిపిఎం డిమాండ్**

మోత్కూరు, నవంబర్ 06 (వార్త వేదిక సూర్య): పత్తి కొనుగోలులో రైతులకు నష్టం కలిగించే సిసిఐ కొత్త నిబం ధనలను ఎత్తివేసి, పాత పద్ధతిలో కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. గురువారం నాడు మోత్కూరు మండలం రాగిబావి గ్రామంలో వర్షాలతో దెబ్బతిన్న పత్తి పంటలను



సిపిఎం పార్టీ మండల కమిటీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం కాపాస్ కిసాన్ యాప్ ద్వారా ఎకరానికి 7 క్వింటాల పత్తి మాత్రమే కొనుగోలు చేయాలని కొత్త నిబంధన తేవడంతో నిరక్షరాస్యులుగా ఉన్న అధిక శాతం రైతులు స్మార్ట్ ఫోన్ లేక, వాడటం తెలియక కాపాస్ కిసాన్ యాప్ ద్వారా ఏ విధంగా అమ్ముకోవాలో అనే అయోమయంలో రైతులు ఉన్నారని అన్నారు. ఎకరానికి 7 కింటాల పత్తి మాత్రమే కొనుగోలు చేస్తామంటున్న ప్రభుత్వం మిగతా పత్తి ఎక్కడ అమ్ముకోవాలో కూడా రైతులకు చెప్పాలని డిమాండ్ చేశారు. వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 40 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలతో పత్తి తేమ శాతం 15 నుండి 20 వరకు ఉంటుందని 12 శాతం ఉంటేనే కొంటామనడం సరికాదని, నిబంధలు తొలగించి, తేమతో సంబంధం లేకుండా మద్దతు ధరకే పత్తి కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుళ్ల రమేష్, మెండు శేఖర్ రెడ్డి, పిట్టల చంద్రయ్య, కొంపల్లి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



## బోయపల్లి రాములు గౌడ్‌ని పరామర్శించిన వడ్త్య రమేష్ నాయక్

దేవరకొండ, నవంబర్ 6 (వార్త వేదిక సూర్య): చందంపేట మండలం చిత్రాయల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టి సీనియర్ నాయకులు బోయపల్లి రాములు గౌడ్ తల్లి ఇటివలే అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు వారిని బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ వారి నివాసంకి పోయి పరామర్శించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కుంభం నరేశ్ గౌడ్. పవన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నవంబర్ 8న రామన్నపేటలో జరిగే సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సీఐటీయూ నాల్గవ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**కొల్లూరి ఆంజనేయులు**

**సిఐటియు యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు**

మోటకొండూరు/వార్త వేధిక సూర్య: మోటకొండూరు మండల కేంద్రంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన రామన్నపేటలోజరిగే సిఐటియు నాలుగవ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని మోటకొండూరు మండల కేంద్రంలో మహాసభల కరపత్రం విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరు ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ రామన్నపేట మండల కేంద్రంలో మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో ఈ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి మహాసభలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల మూలంగా శ్రామిక వర్గం ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని జిల్లావ్యాప్తంగా 400 మంది ప్రతినిధులు పాల్గొంటారని కొల్లూరి ఆంజనేయులు తెలిపారు. 1970 సంవత్సరంలో సిఐటియు ఆవిర్భవించినా నుండి నేటి వరకు అనునిత్యం సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం నిర్వహించడంలో దేశంలోనే అగ్ర గ్రామి కార్మిక సంఘముగా సిఐటియు పనిచేస్తుందని కార్మికులకు నష్టం చేసే ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ కార్మికులను ఐక్యం చేస్తూ రైతు వ్యతిరేక



చట్టాలపై జరిగిన పోరాటంలో రైతులకు అండగా నిలబడిందని సిఐటియు నేటికీ అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించి కార్మికుల హక్కులను సాధించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు వడ్డేబోయిన మహేందర్ సిహెచ్ రోమన్ వివిధ రంగాల కార్మిక నాయకులుబందెల పోచయ్య మొగిలిపాక నరసింహ గోసంగి పరమేశ్వర్ సిహెచ్ ఉపేందర్ వంగపల్లి స్వామి మామిడాల మల్లయ్య ఈర్ల మైసయ్య దేవరాజు రమేష్ అమ్మనబోలు స్వామి రాంపల్లి కిషన్ బోట్ల మైసయ్య కొల్లూరి లక్ష్మయ్య మంగళపల్లి చంద్రకళ యాదమ్మ మల్లయ్య నరసింహ ఇస్తారు తదితరులు పాల్గొన్నారు.



## ఐటీ పార్క్ భూములపై రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలి: నడికూడ శివ

**మహేశ్వరం, నవంబర్ 6 (వార్త వేదిక సూర్య):**
మహేశ్వరం మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలోని ఐటీ పార్క్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.2 కోట్లు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని మహేశ్వరం నియోజకవర్గం ఐఎన్ టీయూసి కార్మిక శాఖ అధ్యక్షుడు నడికూడ శివ డిమాండ్ చేశారు. కందుకూరు ఆర్డీవో సమక్షంలో జరిగిన రైతుల సమావేశంలో మాట్లాడుతూ, “రైతుల కష్టార్జిత భూములు ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం తీసుకుంటున్నప్పుడు వారిని నిర్లక్ష్యం చేయకూడదు. రైతులకు న్యాయమైన పరిహారం అందే వరకు పోరాటం కొనసాగుతుంది” అన్నారు. రైతుల హక్కులను కాపాడడానికి ఐఎన్ టీయూసి ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ సమస్యలను ఆర్డీవోకు వివరించారు.

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి
## విశ్వబ్రాహ్మణ సంఘం మద్దతు...

**దేవరకొండ, నవంబర్ 6 (వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా నేడు రహ్మత్ నగర్ డివిజన్ బూత్ నెంబర్ 111 లో పర్యటించి బస్తి విశ్వబ్రాహ్మణులతో ముచ్చటించి మీ బస్తి వాస్తవ్యుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ని అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన అనునిత్యం



మీ వెంటనే ఉండి మీ బస్తి అభివృద్ధి తోడ్పాటు అందిస్తాడని విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ వారిని అభ్యర్థించిన రహ్మత్ నగర్ డివిజన్ ఇంచార్జ్ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ విశ్వబ్రాహ్మణ సంఘం వారు సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ పార్టీలో చేరి నవీన్ కుమార్ యాదవ్‌ని మద్దతుగా నిలుస్తాం అని హామీ ఇచ్చారు.

## ఎస్సీ కాలనీలో రోడ్డు పట్టించుకోని అధికారులు

**- నరేందర్ మహారాజ్, DSP మండల అధ్యక్షుడు.**

**నాంపల్లి, నవంబర్ 06(వార్త వేదిక సూర్య)**
నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం తుంగపాడు గ్రామపంచాయతీ పరిధిలో 60 ఏళ్ల క్రితం గ్రామంలో మొదటి బజారుగా ఉన్న ఈ బజారు ఇప్పుడు ఎన్ని సంవత్సరాలు దాటిన రోడ్డుకు నోచుకోకుండా. ప్రస్తుతం ఇలా ఉన్న పరిస్థితి.. వర్షాకాలం



కావడంతో చుట్టు ముట్టు చెట్లు పెరిగి రోడ్డు, మురికి కాలువ, లేకపోవడంతో వర్షపు నీరు నిలువ ఉండడం వల్ల పురుగులు దోమలు ఇండ్లలోకి వస్తున్నాయి విష జ్వరాలు వల్ల గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

## శిశువిక్రయాలు, బాల్యవివాహాలపై ప్రజలకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలి

**నల్లగొండ, నవంబర్ 6 (వార్తా వేదిక సూర్య):**
నల్గొండ జిల్లాలో శిశువిక్రయాలు, బాల్యవివాహాల వంటివి జరగకుండా ప్రజలకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు జి.చందన,జి. సరిత లు చెప్పారు. గురువారం ఉదయాదిత్య భవన్ లో




మహిళా,శిశు సంక్షేమ,సంక్షేమ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ..

జిల్లాలో పాఠశాలలు,అంగన్ వాడీ, శిశు సంరక్షణ కేంద్రాలు సందర్శించి పిల్లల సంక్షేమం, భద్రత, విద్యా సదుపాయాలు ఆరోగ్య పరిరక్షణపై క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టి శిశు విక్రయాలు, బాల్యవివాహాలు జరగకుండా తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. పిల్లలు విద్య పట్ల ఆకర్షితులై చదువుకుంటే జీవితం బాగుంటుందనెలా వారిని ప్రోత్సహించాలని చెప్పారు. పిల్లల భద్రతపై పాఠశాల స్థాయిలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల్లో శానిటేషన్, తాగునీరు, మూత్రశాలలు శుభ్రంగా ఉంచుకోవాలని, అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, వారిని సొంత బిడ్డలా కాపాడుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుంచి అందించే ప్రతిరూపాయ చివరి పిల్లవాడి వరకు అందే విధంగా చూడాలని కోరారు.

జిల్లా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, గృహ నిర్మాణ శాఖ పీడీ,బి సి సంక్షేమ అధికారి రాజ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి డి టిడి ఓ చత్రు నాయక్, ట్రైబల్ ఆర్ సి ఓ. బలరాం ,డి సి పి ఓ గణేష్,ఎంఈఓ లు అంగన్వాడి టీచర్లు,తదితరులు హాజరయ్యారు.







# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలి

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్లగొండలో సైబర్ జాగరుకత దివాస్ దినోత్సవం**

**నల్లగొండ, నవంబర్ 6 (వార్త వేదిక సూర్య):**
ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి రోజు దేశ వ్యాప్తంగా అనేక మంది సైబర్ నేరగాళ్లు బారిన పడి మోసాలకు గురవుతున్నారనీ, వారి బారిన పడకుండా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండమే ఉత్తమ మార్గం అని జిల్లా ఎస్పీ అన్నారు. సైబర్ జాగారుకత దివాస్ సందర్భంగా నల్లగొండ పట్టణ కేంద్రంలోని దీప్తి నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు, సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు ఎక్కువగా సులభంగా మోసపోయేది సైబర్ నేరగాళ్ల ద్వారానే అని అన్నారు.కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. చదువుకున్న విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉంటే తన చుట్టూ పరిసరాల్లో ఉన్న ప్రజలకు,వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తద్వారా సైబర్ మోసాలు నిరోధించవచ్చునని ,సైబర్ నేరగాళ్లు ప్రజలనూ మోసం చేస్తున్న విధానాన్ని కళాశాల విద్యార్థినులకు తెలియజేశారు. ప్రస్తుత కాలం లో జరుగుతున్న నేరాలు అయిన ఎ పి కె ఫైల్స్ వాట్సప్ గ్రూపు ల్లో ఫార్వర్డ్ చేస్తున్నారు,ఈ ఎ పి కె ఫైల్ ఓపెన్ చేస్తే ఫోన్ హ్యాక్ కు గురి అయి డబ్బులు పోయే అవకాశం ఉంటుంది, అలాగే జంప్డ్ డిపాజిట్ స్కీం, డిజిటల్ అరెస్టు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, సైబర్ బుల్లింగ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే బ్యాంక్ అదికారులు ఎవరు కూడా ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలని ,బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని ఇట్టి విషయాలు గమనించి మీ కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలి అని అన్నారు. గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి ఎస్ ఎమ్ ఎస్ ఈ మెయిల్స్ ద్వారా గాని, వాట్సాప్ ట్విట్టర్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దని, అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దనీ తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం అందించి ఎన్ సి ఆర్పీ పోర్టల్ (%షషష.ఛఎఎవతీఎతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ% లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమలో సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, ఎస్బీ సీఐ రాము,1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్.ఐ విష్ణు కళాశాల విద్యార్థినులు తదితరులున్నారు.

### గాయత్రి కలశ శోభాయాత్ర, సహస్రదీపయజ్ఞం, 108 కుండముల గాయత్రి
# జ్ఞాన మహా యజ్ఞం కార్యక్రమాలను విజయవంతం చేయండి

**- వింజమూరు చంద్రమౌళి**

**దేవరకొండ, నవంబర్ 6 (వార్త వేదిక సూర్య):**
కొండమల్లేపల్లి పట్టణంలో శుక్ర, శనివారాలలో నిర్వహించేటటు వంటి గాయత్రి కళాశాల శోభాయాత్ర, గాయత్రి సహస్ర దీప యజ్ఞం, 108 కుండముల గాయత్రీ జ్ఞాన మహా యజ్ఞం కార్యక్రమాలను విజయవంతం చేయాలని గాయత్రీ పరివార్ కొండమల్లేపల్లి నిర్వాహకులు వింజమూరు చంద్రమౌళి అన్నారు గురువారం కొండమల్లేపల్లి లోని గాయత్రి పరివార్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.అఖిల విశ్వ గాయత్రీ పరివార్ శాంతి కుంజు హరిద్వార్ కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించేటటువంటి ఈ బృహత్తర కార్యక్రమంలో కొండమల్లేపల్లి పట్టణంతో పాటు పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహా యజ్ఞంతో వాతావరణం పవిత్రమవుతుందని లోకానికి మంచి జరుగుతుందని అన్నారు.ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడిచేందుకు ఇటువంటి దైవ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు చౌరస్తాలో గల శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర స్వామి



దేవస్థానం నుండి సాగర్ రోడ్డులోని మార్కెట్ యార్డ్ వరకు కలశ యాత్ర ఉంటుందన్నారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. శనివారం మార్కెట్ యార్డులో 108 కుండముల యజ్ఞం నిర్వహిస్తున్నామన్నారు. వేదమూర్తి తపోనిష్ట పరమ పూజ పండిత శ్రీరామ శర్మ ఆచార్య గారు 1926 లో సంవత్సరంలో వెలిగించిన అఖండ జ్యోతి ఇప్పటికి నిరంతరం వెలుగుతుందని ప్రస్తుతం 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, మరియు మాత భగవతీదేవి వంద సంవత్సరాల జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శుక్రవారం రాత్రి అల్పాహారం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శనివారం ఉదయం మాలాధారణ భక్తులకు, మరియు సాధారణ భక్తులకు అల్పాహారం, యజ్ఞం అనంతరం మధ్యాహ్నం భోజనం కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో దాచేపల్లి వెంకటేశ్వర్లు, వింజమూరి సత్యనారాయణ, నూతన గంటి జగన్, విక్రమ్, రాఘవ, శ్రీశైలం, ఏరుకొండ రాము, మారం వెంకన్న, గాజుల కుషాల్,అజిత, యాద ధనుంజయ, వరలక్ష్మి నాగార్జున రెడ్డి, వాసు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లు కోసం రాజ్యాంగాన్ని సవరించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదు

**తెలంగాణ ఉద్యమం తరహాలోనే బీసీ ఉద్యమాన్ని కొనసాగిస్తాం**

**ఈనెల 24 నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లపై ప్రత్యేక చర్చ పెట్టాలి**

**బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి**

**నల్లగొండ, నవంబర్ 6 (వార్త వేదిక సూర్య):**
బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని యధావిధిగా అమలు చేయడానికి ఈ నెలలో ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశాలు రాజ్యాంగాన్ని సవరించి బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ రిజర్వేషన్లు పెంచే వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ఆపే ప్రసక్తేలేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, బీసీ జేఏసి చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కూలీ అంబేద్కర్ విగ్రహాల ముందు బీసీ రిజర్వేషన్లు పెంచడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేయాలని ప్రధాన డిమాండ్ తో బీసీ జేఏసి మౌన దీక్ష కార్యక్రమంలో భాగంగా నేడు నలగొండ పట్టణ కేంద్రంలో క్లాక్ టవర్ వద్ద మౌన దీక్ష చేపట్టారు.

ఈ దీక్షకు ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు బీసీ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా బీసీల వాటా బిసి లకే రాజ్యాంగబద్ధంగా దక్కాలని రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో పోరాటాలు చేసిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్కు అనుగుణంగా బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ జీవో నెంబర్ 9 ని విడుదల చేసిందని, ఈ జీవోను వ్యతిరేకిస్తూ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కోర్టులను వేదికగా చేసుకుని అడుగడుగునా అడ్డుకుంటున్నారని, బీసీల తినే కంచంలో మన్ను పోసి నోటికాడు ముద్దను గుంజుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ రిజర్వేషన్లు పెంచడం ధర్మబద్ధమైనదని, ఎస్సీ ఎస్టీ అగ్ర కులాలకు



కూడా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు జరిగినప్పుడు బీసీలకు మాత్రమే జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు ఎందుకు ఉండవని ఆయన ప్రశ్నించారు బీసీ రిజర్వేషన్లకు సాధన కోసం బీసీ జేఏసీ అష్టాంగ ఆందోళన కార్యక్రమాల పేరుతో నవంబర్ ఆరవ తేదీ నుండి జనవరి చివరివారం వరకు వివిధ దశల్లో దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టాలని నిర్ణయించిందని అందులో భాగంగానే ఈరోజు రాష్ట్రంలోని 33 జిల్లా, 119 నియోజకవర్గా, మండల కేంద్రాలలో మౌన దీక్షలు చేపట్టడం జరిగిందని ఈనెల 13వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పల్లె నుండి పట్నం వరకు బీసీల ధర్మ పోరాట దీక్షలు చేపట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పైన ఒత్తిడి తీసుకువస్తామన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీతో భేటీ జరగాలని, ప్రధాని సమయం ఇవ్వకపోతే ప్రధాని ఇంటి ముందే సీఎం బైఠాయించాలని ఆయన కోరారు బీసీ రిజర్వేషన్ల విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ మౌనంగా ఉండడం చాలా బాధాకరమని ప్రధానమంత్రి పదవిని ప్రతిపక్షాలు విమర్శించినప్పుడు బీసీ కార్డును ప్రయోగిస్తున్న ప్రధాని మోడీ బీసీ రిజర్వేషన్ల విషయంలో స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు.

ఈనెల 24 నుండి ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున ఈ పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పై ప్రత్యేక చర్చ పెట్టి, రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు సామాజిక న్యాయం చేయాలని ప్రధాన డిమాండ్ వేలాది మందితో చలో ఢిల్లీ కార్యక్రమం ద్వారా పార్లమెంటును దిగ్బంధం చేస్తామని ఆయన హెచ్చరించారు బీసీ జేఏసీ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో గల్లి నుండి ఢిల్లీ వరకు బిసి ఉద్యమాన్ని ఉధృతం చేసి తెలంగాణ ఉద్యమ తరహాలోని పోరాటం చేసి బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని జాజుల శ్రీనివాస్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చక్రహరి, రామరాజు, జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మినారాయణ, జిల్లా అధ్యక్షులు తండు సైదులు గౌడ్, సుంకరి మల్లేష్ గౌడ్, తీర పంకజ్ యాదవ్, పిల్లి రామరాజు, చిలకరాజు చెన్నయ్య, చొల్లేటి ప్రభాకర్ రిటైర్డ్ ఐ ఏ ఎస్ పన్నాల గోపాల్, బకారం శ్రీనివాస్, గోలి సైదులు, వైద్యుల సత్యనారాయణ, కాసోజు విశ్వనాధము, మిర్యాల యాదగిరి, నేలపట్ల సత్యనారాయణ, నల్ల సోమమల్లన్న, కేసబోయిన శంకర్ ముదిరాజ్, నాకేరేకంటి కాశయ్య గౌడ్, చిక్కుళ్ల రాములు, గుండు వెంకటేశ్వర్లు, ఐ త గోని జనార్దన్,కర్నాటి యాదగిరి, పసుపులేటి సీతారాములు, గంజి బిక్షమయ్య నేత, కట్టలోకి దీపేందర్, వాడపల్లి సాయిబాబా, దామోదర్ నల్ల మధు యాదవ్ పుట్ట వెంకన్న పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ జిల్లా చైర్మన్‌గా మునాస ప్రసన్నకుమార్

**ఏకగ్రీవంగా ఎన్నుకున్న వివిధ బీసీ కుల సంఘాలు**

**ఐక్య ఉద్యమాలతో బీసీ రిజర్వేషన్ల సాధనకు కృషి చేస్త.**

**బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ ప్రసన్నకుమార్**

**నల్లగొండ, నవంబర్ 6 (వార్తా వేదిక సూర్య):**
చీలికలు పేలికలుగా ఉన్న వివిధ కుల సంఘాల అందరినీ కలుపుకొని ఐక్య ఉద్యమాలు నిర్మిస్తూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు రావాలసిన రిజర్వేషన్ల సాధన కోసం కృషి చేస్తానని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ మునస ప్రసన్న కుమార్ అన్నారు. గురువారం స్థానిక నల్లగొండ పట్టణంలోని గంగపుత్ర భవనంలో జరిగిన బిసి జేఏసీ సన్నాహక సమావేశంలో వివిధ కుల సంఘాలకు సంబంధించిన నాయకులతో సుదీర్ఘంగా చర్చలు జరిపి సమిష్టిగా అందరు కలిసి ఏకగ్రీవ తీర్మానం చేసి మునాస ప్రసన్న కుమార్‌ని బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్‌గా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ మునాస ప్రసన్నకుమార్ మాట్లాడుతూ బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి బరువైన బాధ్యతలు పెట్టిన బీసీ బంధువులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.



తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీలలో ఉన్న112 కులాలకు సంబంధించిన వారందరినీ కలుపుకొని సమిష్టిగా ఉద్యమాలు నిర్మిస్తానని ఐక్యంగా ముందుకు సాగుతామని వారన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అందరినీ కలుపుకొని బహుజన రాజ్యాధికారం దిశగా అవిశ్రాంతంగా పనిచేస్తానని వారన్నారు. ఈ కార్యక్రమంలో గండిచెర్వు వెంకన్న, పందుల సైదులు, ఐతగొని జనార్దన్ గౌడ్, పాల్వాయి రవి, చిలుకరాజు చెన్నయ్య,పుట్ట వెంకన్న, నజీరుద్దీన్, కర్నాటి యాదగిరి, గడ్డం మారయ్య, తలారి యాదగిరి, నర్సింహ, మార్గం సతీష్ కుమార్, నరేందర్, రాజు, అంబటి శివ కుమార్, శ్రీనివాస్ యాదవ్, నాగరాజు గౌడ్,రాజు యాదవ్, సిద్ధార్థ, గడగొజు విజయ్, జీవన్ బాబు, భూతం సతీష్,శంకరయ్య, భరద్వాజ పాల్గొన్నారు.

## 17 సెకండ్లలో భారతదేశంలోని రాష్ట్రాల రాజధానులను చెప్పిన అభినవ్ రామ్

**నల్లగొండ,నవంబర్ 6 (వార్త వేదిక సూర్య):** చండూరు మున్సిపాలిటీకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ ప్రత్యేక శిక్షణలో 9 వ వార్డు కి చెందిన భూతరాజు నరేష్, శ్రీలత కుమారుడు 10 సంవత్సరాల వయసు గల అభినవ్ రామ్ భారతదేశంలోని రాష్ట్రాల రాజధానులను 17 సెకండ్లలో, ఆసియా ఖండంలోని 49 దేశాల రాజధానులను 38 సెకండ్లలో ఎటువంటి తడబాటు లేకుండా అనర్గళంగా చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ మాట్లాడుతూ.. అత్యంత ప్రతిభగల విద్యార్థి అభినవ్ రామ్ ఉన్నత చదువులలో అద్భుతమైన ప్రతిభను కనబరిచి, భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదిగి తన అద్భుతమైన ప్రతిభా పాఠవాలతో దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించేలా అద్భుతమైన విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# బాలల హక్కుల పరిరక్షణ, వారి విద్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నాం

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ, నవంబర్ 6 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ, వారి విద్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఇందులో భాగంగానే మండల ప్రత్యేక అధికారుల చేత విద్యాసంస్థలను పర్యవేక్షణ చేయడం ద్వారా విద్యా వ్యవస్థను బలోపేతం చేశామని , అలాగే బాలికలకు సంబంధించి ప్రతి కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయకు ఒక ప్రత్యేక అధికారిని నియమించామన్నారు.గురువారం తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు జి .హరిత, జి. చందన నల్గొండ జిల్లాలో అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, కేజీబీవీల ద్వారా అందిస్తున్న విద్య, పౌష్టికాహార పంపిణీ, మధ్యాహ్న భోజనం తదితర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలెక్టర్ ఛాంబర్లో కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారికి మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో అమలు చేస్తున్న విద్య, అంగన్వాడీలు, పౌష్టికాహారం, ప్రత్యేకించి బాలికలకు సంబంధించిన అంశాలపై మాట్లాడారు. ప్రతి గురువారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యాధికారులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నాణ్యమైన విద్యతో పాటు, భోజనాన్ని అందిస్తున్నామని, ఇందుకుగాను ప్రత్యేక అధికారులను నియమించామని చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు పాఠశాలల పర్యవేక్షణ చేస్తున్నారని, దీనివల్ల విద్యా వ్యవస్థ బలోపేతమైందని కలెక్టర్ వెల్లడించారు. శిశు గృహ పై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో నల్గొండ జిల్లా కేంద్రంలో మాత్రమే శిశు గృహ ఉందని, నియమ, నిబంధనల ప్రకారం దత్తత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో చిన్న పిల్లల విక్రయం, బాల్యవివాహాల నిర్మూలన,పిల్లల దత్తత తదితర కార్యక్రమాల నిర్మూలనకు గ్రామీణ ప్రాంతాలలో ఇదివరకే అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని సభ్యులకు వివరించారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సరిత,చందన లు మాట్లాడుతూ జిల్లాలో శిశు విక్రయాలు, బాల్య వివాహాలు జరగకుండా, ఏదైనా కొత్త కార్యక్రమాన్ని చేపట్టాలని,ఇందుకు ప్రజలలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, పాఠశాలల్లో మెనూ ప్రకారం భోజనం అందించడం, అన్ని పాఠశాలల్లో టాయిలెట్లు ఉండేలా చూడడం, నైట్ వాచ్మెన్లను నియమించడం వంటి కార్యక్రమాలు చేపడితే బాగుంటుందని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## 8న రామన్నపేటలో జరిగే సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు నాల్గవ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**యాదాద్రి భువనగిరి జిల్లా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ**



**రామన్నపేట,నవంబర్ 6 (వార్తా వేదిక సూర్య):** భవన నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన రామన్నపేటలోజరిగే సిఐటియు నాలుగవ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని పట్టణంలో జగదేపూర్ చౌరస్తా అడ్డ వద్ద కేంద్రంలో మహాసభల కరపత్రం విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ పాల్గొని మాట్లాడుతూ రామన్నపేట మండల కేంద్రంలో మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో ఈ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి మహాసభలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల మూలంగా శ్రామిక వర్గం కార్మికులు ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని జిల్లావ్యాప్తంగా 400 మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

1970 సంవత్సరంలో సిఐటియు ఆవిర్భవించినా నుండి నేటి వరకు అనునిత్యం సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం నిర్వహించడంలో దేశంలోనే అగ్ర గ్రామి కార్మిక సంఘంగా సిఐటియు పనిచేస్తుందని కార్మికులకు నష్టం చేసే ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ కార్మికులను ఐక్యం చేస్తూ రైతు వ్యతిరేక చట్టాలపై జరిగిన పోరాటంలో రైతులకు అండగా నిలబడిందని సిఐటియు నేటికీ అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించి కార్మికుల హక్కులను సాధించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో భవన నిర్మాణం కార్మిక సంఘం అధ్యక్షులు ప్రసాద్ కార్యదర్శులుగా ఉడుత సోములు తుర్కపల్లి నరసింహ లక్ష్మీనారాయణ ఎల్లమ్మ అమర్ చుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు పూడ్చండి.. ప్రజల ప్రాణాలు కాపాడండి : సిపిఎం

**నల్లగొండ,నవంబర్ 6 (వార్త వేదిక సూర్య):** నల్గొండ పట్టణంలో గుంతల మయంగా మారిన రోడ్లను తక్షణమే పూడ్చి ప్రజల ప్రాణాలను కాపాడాలని, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్



హాషం డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మర్రిగూడ జంక్షన్ వెల్కమ్ నల్గొండ దగ్గర ఏర్పడిన గుంతల దగ్గర నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ.. రోడ్డు భవనాల శాఖ మంత్రి ఇలాక లో గుంతల మయంగా మారిన రోడ్లను మరమ్మత్తులు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గుంతలలో వాహనాలు పడుతూ ప్రమాదాలకు ప్రజలు గురవుతున్నారని అన్నారు. మర్రిగూడ జంక్షన్ తో పాటు పెద గడియారం నుండి సావర్కర్ నగర్ వరకు, భాస్కర్ టాకీస్ సెంటర్లో బస్టాండ్ ముందు ఇలా అనేక చోట్ల పెద్ద పెద్ద గుంతలు పడ్డాయని వాటిని పూడ్చడానికి ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారుల సమన్వయ లోపంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లా మంత్రి, జిల్లా కలెక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధులు అంతా నల్గొండకు అదే దారి వెంట వస్తున్నప్పటికీ ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలు కనపడకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టణంలో పలుచోట్ల ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలను పూడ్చడానికి తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, మల్లం మహేష్, పట్టణ



కమిటీ సభ్యులు ఆవుట రవీందర్, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, అద్దంకి నరసింహ, గుండాల నరేష్, కడారి నరసింహ, గంజి రాజేష్, కత్తుల యాదయ్య, మిర్యాల శ్రీవాణి ,పగిళ్ల సైదులు, గౌరీదేవి మధుసూదన్, సాగర్ల మల్లయ్య, దొమ్మాటి యాదగిరి , కర్నాటి శ్రీరంగం, గౌరీదేవి మల్లమ్మ, పాలకూరి గిరి తదితరులు పాల్గొన్నారు.





# ఊర చెరువు నీరు అలుగు నుండి సాఫీగా వెళ్లేందుకు ప్రక్కా ప్రణాళికలు రూపొందిస్తున్నాం

**- మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాంరెడ్డి**

**చౌటుప్పల్ నవంబర్ 6 (వార్తా వేదిక సూర్య):** ఊర చెరువు నీరు అలుగు నుండి నీరు సాఫీగా వలిగొండ రోడ్డు వరకు నీరు వెళ్లేందుకు గురువారం ఇరిగేషన్ అధికారులతో ప్రక్క ప్రణాళిక రూపొందించి చెరువులో పరిశీలించి ప్రక్కా ప్రణాళికలు రూపొందిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం చౌటుప్పల్ పట్టణములో అధిక వర్షాలకు ఊర చెరువు నిండి అలుగు పోస్తూ పట్టణంలో స్థానిక ప్రజలకు ఇబ్బందిగా ఉన్నందున దాన్ని పరిశీలించి పట్టణంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వరద నీరు పోవుటకు ప్రణాళికలు తయారు చేయుటకై ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎస్ ఇ జి శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈ మనోహర్, మున్సిపల్ ఏ ఈ ఈ నితీష్ కుమార్ మరియు వర్క్ ఇన్స్పెక్టర్లతో కలసి ఉర చెరువు నుండి, బస్టాండు పోలీస్ స్టేషన్ రాంనగర్ మీదుగా వలిగొండ రోడ్డు కల్వర్టు దగ్గర నుండి జయభుమి వెంచర్ మరియు దివిస్ చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించడం అయినది.

ఈ ప్రాజెక్టుకు సంబంధించి మున్సిపల్ అధికారుల సమన్వయంతోఅంచనాలు తయారు చేసి ఎమ్మెల్యే పంపిస్తామని ఇరిగేషన్ ఏసి నా ఇరిగేషన్ కి సంబంధించిన ఇరిగేషన్ ఎస్ ఈ తెలియజేశారు.

# రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**నల్లగొండ, నవంబర్ 6 (వార్తా వేదిక సూర్య):** ఈ వానకాలం సీజన్లో పండించిన ధాన్యం కొనుగోలులో రైస్ మిల్లర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా ,చిట్యాల మండలం, వట్టిమర్తి గ్రామంలో ఉన్న సిద్ధార్థ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్ కు వచ్చే దాన్యం వివరాలను పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని లారీలు వచ్చాయని? తేమశాతం, ఇతర నాణ్యత ప్రమాణాల వివరాలను యాజమాన్యం ద్వారా అడిగి తెలుసుకున్నారు.వర్షాల కారణంగా గడిచిన వారం, పది రోజుల్లో దాన్యం రైస్ మిల్లులకు రాలేదని, ప్రస్తుతం వర్షాలు లేనందున, తెరిపి ఇచ్చినందున మిల్లులకు



దాన్యం వస్తున్నదని,అందువల్ల వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లు ఆన్ లోడ్ చేసుకునే విధంగా రైస్ మిల్లర్లు సహకరించాలని కోరారు.ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసు కోవాలని, ముఖ్యంగా స్థలం, హమాలీలను సంసిద్ధంగా ఉంచుకొన్నట్లైతే తెచ్చిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులలో దించుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ధాన్యాన్ని దించు కోవడంలో ఆలస్యం చేయవద్దని, ఒకవేళ వర్షం వస్తే మళ్ళీ తడిచిపోయేందుకు అవకాశం ఉందని ఆమె తెలిపారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్ ,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, తదితరులు ఉన్నారు.

# మురుగు కాలువలను శుభ్రం చేయించిన మున్సిపల్ కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి

**చౌటుప్పల్, నవంబర్ 8 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని పలుకు గోడలలో ఉన్న కాలువను గాంధీ పార్క్ నుండి మురుగు కాలువ గాంధీ పార్క్ నుండి వెల్కం హోటల్ మీదుగా హైవే రోడ్ తంగళ్ళపల్లి రోడ్ ఉన్న మురుగు తన సిబ్బందితో కాలువలను గురువారం మున్సిపల్ కమిషనర్ శుభ్రం



చేయించారు అనంతరం పనులను కమిషనర్ పరిశీలించారు. కాల్వ నందు ఇసుక ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్, చెత్త చెదారము పేరుకుపోయి నీరు ప్రవహించకుండా అడ్డంగా ఉన్నందున వాటిని పూర్తిగా శుభ్రం చేశామన్నారు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాలువను గత మూడు రోజుల నుంచి శుభ్రం చేయుటకై మున్సిపల్ సిబ్బంది అవిశ్రాంతంగా పనిచేసి కాలువలో ఇరుక్కుపోయిన ప్లాస్టిక్ బాటిల్స్, ప్లాస్టిక్ జబ్బలు క్యాన్లు, చెత్తాచెదారం తొలగించి యధావిధిగా నీళ్లు పోయేలాగా చేయడం




జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ఈ పనులను పర్యవేక్షిస్తూ పాత నాళాలపైన పెద్దవి మ్యాన్ హోల్స్ నిర్మించవలసిందిగా వర్క్ ఇన్స్పెక్టర్కు ఆదేశిస్తూ,చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సిందిగా సిబ్బందికి ఆదేశించడం అయినది. ఇట్టి కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్ పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ సంతోష్ జవాన్ అంజయ్య,సిబ్బంది రాములు బుచ్చమ్మ ,శంకరయ్య, చంద్రయ్యలు పాల్గొన్నారు.

# ఆసరా సొమ్ము పోస్టుమాన్ చేతికే..

**ప్రశ్నించిన వారిపై దౌర్జన్యం**

**దేవరకొండ,నవంబర్ 6 (వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల పరిధిలోని దేవరోని తండా గ్రామ పంచాయతీ కి చెందిన వృద్ధులు, వికలాంగుల పింఛన్ల మీద పోస్ట్మాన్ అక్రమాలు చేస్తున్నాడని లబ్ధిదారులు బహిరంగంగా ఆరోపించారు.



ప్రభుత్వంచే ప్రతి నెలా అందే పింఛన్లను దేవరోని తండాకు చెందిన పోస్ట్మాన్ షేక్ జహంగీర్ ప్రతి నెల ఇవ్వకుండా మూడు నెలలకు ఒకసారి మాత్రమే అందిస్తూ, అందులోను రెండు నెలల పింఛన్ మాత్రమే ఇవ్వడం, మిగతా ఒక నెల పింఛన్ ఇవ్వక పోవడంపై తండావాసులు మండిపడ్డారు.

వృద్ధులు, వికలాంగులు, వితంతువులు మాకు రావలసిన పింఛన్లను దోచుకుంటే ఎలా ప్రభుత్వమే ఇచ్చిన హక్కును ఇలా దోపిడీ చేయడం నేరం కాదా అంటూ తండాల్లో ఒక యువకుడికి చెప్పగా యువకుడు నేరుగా నలగొండ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. వెంటనే కలెక్టర్ ఫిర్యాదును స్వీకరించి కొండ మల్లేపల్లి మండల ఎంపీడీవోకు విచారణ ఆదేశాలు జారీ చేశారు. నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాటి ఆదేశాల మేరకు కొండమల్లేపల్లి మండల ఎంపీడీవో దేవరోని తండకు సందర్శించి పోస్ట్ మాన్ ని పిలిపించి అక్కడే లబ్ధిదారుల ముందు బహిరంగ విచారణ చేపట్టారు.విచారణ సమయంలో పోస్ట్మాన్ నేను సక్రమంగానే ఇస్తున్నాను అని చెప్పడంతో, అక్కడే ఉన్న లబ్ధిదారులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు.అబద్ధాలు ఆపండి మూడు నెలల పింఛన్ డబ్బును రెండు నెలల డబ్బు ఇస్తూ ఒక



నెల పింఛన్ మింగేస్తున్నది మీరే అంటూ ప్రత్యక్షంగా ప్రశ్నించారు.మాకు రావలసిన ప్రతీ పైసా తిరిగి ఇవ్వాలి అని పోస్ట్మాన్పై మండిపడ్డారు. ఇలాంటి పోస్ట్మాన్లపై కఠిన చర్యలు తీసుకోవాలని వెంటనే మాకు ఈ పోస్ట్ మాన్ ని కాకుండా వేరే పోస్ట్మాన్ ని పంపాలని లబ్ధిదారులు అధికారులను కోరారు. ఈ విషయంపై విచారణ చేపట్టిన కొండమల్లేపల్లి ఎంపీడీవో ఈ ఘటనపై పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్కు సమర్పించనున్నట్లు తెలిపారు పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు కూడా లబ్ధిదారులకు న్యాయం చేయడంలో ముందుకు రావడంలేదని రాజకీయ నాయకులపై, మాజీ ప్రజా ప్రతినిధులపై గ్రామస్తులు తీవ్ర విమర్శలు చేశారు.

# జి.చెన్నారం, చర్లపల్లిలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

**నల్లగొండ , నవంబర్ 6 (వార్తా వేదిక సూర్య):** వర్షాలు తగ్గినందున 17% తేమ వచ్చే విధంగా రైతులు కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని బాగా ఆరబెట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు సూచించారు. సరైన తేమశాతం, నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, ఇందుకుగాను అవసరమైన లారీలు, హమాలీలు ,కాంటాలు అన్ని సిద్ధంగా ఉంచుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. గురువారం ఆమె నల్గొండ మండలం, జి.చెన్నారం, చర్లపల్లి లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిస్థితిని పర్యవేక్షించారు. ముందుగా జి. చెన్నారం వెళ్లిన జిల్లా కలెక్టర్ అక్కడ కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. ఇప్పటివరకు వచ్చిన దాన్యం , తేమ శాతం అన్ని వివరాలను నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. 17 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు పంపించేందుకు ఎక్కువ లారీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీరియల్ నంబర్ తో సంబంధం లేకుండా సరైన తేమ వచ్చిన అన్ని కుప్పలను కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని అన్నారు. కొనుగోలు చేసి సంచులలో నింపిన ధాన్యాన్ని టార్పాలిన్లతో కప్పి ఉంచాలని, ఒకవేళ వర్షం వస్తే తడవకుండా చూడాలని ఆదేశించారు. టార్పాలిన్లు, వేయింగ్ మిషన్స్, వివరాలను అడిగి తెలుసుకున్నారు .మూమెంట్ రిజిస్టర్ ను, దాన్యం వచ్చిన రిజిస్టర్లను పరిశీలించారు. లారీల సమస్య ,ఇతర ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనంతరం కలెక్టర్ చర్లపల్లి లోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో ముఖానికి మాట్లాడడమే కాకుండా, సరైన తేమ రావాలంటే ధాన్యాన్ని రాశులుగా పోయకుండా విప్పదీసి ఆరబెట్టాలని చెప్పారు. ఈ కేంద్రంలో తేమశాతం 17 ఉన్న రైతుల ధాన్యం కుప్పలు ఎక్కువగా ఉన్నందున, తక్షణమే ఈరోజే 10 లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని మిల్లులకు పంపించేలా చూడాలని పవర్సరఫరాల డిఎం గోపికృష్ణను ఆదేశించారు .ప్రతిరోజు ధాన్యం తేమశాతాన్ని పరిశీలించాలని, సరైన తేమ,నాణ్యతా ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు



పంపించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఆ తర్వాత జిల్లా కలెక్టర్ ఇదే మండలం దండెం పల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ధాన్యం తేమ,నాణ్యత,తదితర వివరాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, డిఎస్ఓ వెంకటేష్ ,పౌరసరఫరాల డిఎం గోపికృష్ణ, తహసిల్దార్ పరశురామ్ తదితరులు ఉన్నారు.



మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గారి తండ్రి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

## హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడలకు చిలుముల. శివాని ఎంపిక



**నల్లగొండ,నవంబర్ 6 (వార్త వేదిక సూర్య):** కట్టంగూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరువు అన్నారంలో 9వ తరగతి చదువుతున్న చిలుముల శివాని రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందాల రమ తెలిపారు. ఈ నెల 4 న మండలంలోని చెరువు అన్నారం హై స్కూల్ గ్రౌండ్లో జరిగిన 69వ ఎస్జిఎఫ్ఐ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 17, 14 బాలబాలికల హ్యాండ్ బాల్ సెలక్షన్స్ లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు చింతకాయల పుల్లయ్య తెలిపారు. ఈనెల 7 నుండి 9 వరకు నారాయణపేట జిల్లాలోని కోస్గి లో జరిగే 69వ ఎస్ జి ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 17 బాల బాలికల హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్లో పాల్గొననున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపిక ఇవ్వడం పట్ల పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాస్, కోటిలింగం, నరహరి,లింగయ్య,సంపత్ కుమార్, మంగ మరియు పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.


www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# వీడిన ఉత్కంఠ




## 15న గ్రాండ్ ఈవెంట్ నిర్వహిస్తున్న రాజమౌళి

ఇప్పుడు అంతటా మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న'ఎస్ఎస్ఎంబి 29' గురించే చర్చ. ఈ నెలలో సినిమాకు సంబంధించి పెద్ద అప్డేట్ ఇస్తా అని రాజమౌళి ప్రకటించిన నేపథ్యంలో కొన్ని రోజులుగా నెట్టింట ఈ సినిమా పై చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే సినిమా టైటిల్ వదులుతార లేక మహేష్ బాబు లుక్ రివీల్ చేస్తారా అని అభిమానులు ఆతురతగా ఎదురు చూస్తున్నారు. అయితే దీని కోసం రాజమౌళి పెద్ద ఈవెంట్ ప్లాన్ చేసారు. ఈ విషయాన్నీ అయన తనయుడు కార్తికేయ అధికారికంగా ప్రకటించారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ నెల 15న ఈవెంట్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పోస్టు చేశారు. అలాగే ఈ సినిమా ఈవెంట్ ను 'జియో హాట్‌స్టార్' ఓటీటీ లో స్ట్రీమింగ్ కానుందంటూ వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో తన ట్వీట్‌కు ఓటీటీ సంస్థ ఖాతాను కార్తికేయ ట్యాగ్ చేయడంతో దీనిపై క్లారిటీ వచ్చింది. జియోహాట్ స్టార్ ఈ వీడియోను పోస్టు చేస్తూ ఇండియాలో 'ఎస్ఎస్ఎంబి 29' ఈవెంట్ తమ ఓటీటీలోనే స్ట్రీమింగ్ అవుతుందని తెలిపింది.



## అఖండ-2లో శంకర్ మహదేవ్, కైలాష్ ఖేర్ పాటలు

తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి అఖండ 2. బాలకృష్ణ , బోయపాటి శీను కాంబోలో వస్తోన్న ఈ సీక్వెల్ ప్రాజెక్ట్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిసిందే. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన అఖండ 2 టీజర్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. అఖండ ఫస్ట్ పార్ట్‌లో మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ బీజీఎం ఏ రేంజ్‌లో సినిమాకు హైలెట్‌గా నిలిచిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇక సీక్వెల్ ప్రాజెక్ట్‌లో అంతకుమించిన స్కోర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెబుతున్నాయి. కాగా మూవీ అండ్ మ్యూజిక్ లవర్స్‌కు థ్రిల్ అందించే అదిరిపోయే వార్త ఒకటి ఇప్పుడు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లెజెండరీ సింగర్స్‌లో టాప్‌లో ఉంటారు శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్. ఈ ఇద్దరు సింగర్స్ పాటలు దేశమంతా ఎక్కడో ఒకచోట మార్మోగుతుంటాయని తెలిసిందే. అఖండ 2 కోసం ఈ ఇద్దరు కలిసి పనిచేయబోతున్నారన్న వార్త హైప్ పెంచేస్తుంది. నవంబర్ 7న అఖండ 2 ఫస్ట్ సింగిల్ ప్రోమోను ప్రకటించనున్నారని తెలిసిందే. నవంబర్ 9న ఫుల్ ట్రాక్‌ను లాంచ్ చేయనున్నారు. ఈ పాటను శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్ పాడినట్టు థమన్ ప్రకటించడంతో ఓ వైపు పాటతోపాటు మరో సినిమాపై కూడా అంచనాలు పెరిగిపోతున్నాయి. ఇక ఈ ఇద్దరి వాయిస్‌తో థియేటర్లలో స్పీకర్లు బద్దలు ఖాయమైపోయినట్టేనని అంటున్నారు సినీ జనాలు.



## తెలుగులోకి మోనాలిసా ఎంట్రీ

సోషల్ మీడియా వచ్చాక చాలామంది ఫేమస్ అవుతున్నారు. తమ టాలెంట్‌తో ముందుకు సాగుతున్నారు.. మహాకుంభమేళాలో దేవుడిని దర్శించుకొని రాకుండా కొంతమంది యూట్యూబర్స్ ఒక పూసలు అమ్మే అమ్మాయిని వీడియోలు తీసి సోషల్ మీడియా సెన్సేషన్‌గా మార్చారు. ఆమె మోనాలిసా. కలువ రేకుల్లాంటి కళ్లు.. హీరోయిన్ ను మించిన అందం అంటూ మోనాలసాను ఆకాశానికి ఎత్తారు. ఇక ఆ వీడియోలు వైరల్ గా మారి మోనాలిసా సెలబ్రిటీగా మారడమే కాకుండా హీరోయిన్‌గా కూడా ఛాన్స్ దక్కించుకుంది. ఇప్పటికే బాలీవుడ్ డైరెక్టర్ ఆమెను హీరోయిన్‌గా చేస్తానని మాట ఇచ్చి తప్పిన విషయం తెల్సిందే. ఆ సినిమా మొదలు కాకముందే ఆగిపోయింది. ఇక ఇప్పుడు మోనాలిసా టాలీవుడ్ కు ఎంట్రీ కూడా ఎంట్రీ ఇచ్చింది. ఇటీవలే ఆమె నటిస్తున్న తొలి తెలుగు సినిమా పూజా కార్యక్రమాలతో మొదలయ్యింది. ఇట్స్ ఓకే గురు, క్రష్ లాంటి సినిమాలతో తెలుగుతెరకు పరిచయమైన హీరో సాయి చరణ్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం లైఫ్. శ్రీను కోటపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను శ్రీ వెంగమాంబ మూవీస్ బ్యానర్ పై అంజయ్య విరిగినేని, ఉష విరిగినేనిలు నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాలో సాయి చరణ్ సరసన మోనాలిసా హీరోయిన్ గా నటిస్తోంది. మంచి కథతో తెరకెక్కుతున్న చిత్రమని, పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే రిలీజ్ కు సిద్ధమవుతుందని తెలుస్తోంది. ఈ సినిమా కొద్దిగా పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా మోనాలిసాను తెలుగులో ఆపడం ఎవరితరం కాదు. మరి ఈ పూసలు అమ్ముకొనే పిల్ల తెలుగు హీరోయిన్ గా సెట్ అవుతుందా లేదా అనేది చూడాలి.

## గూస్‌బంప్స్ తెప్పించిన 'జటాధర' సెకండ్ ట్రైలర్

సుధీర్ బాబు హీరోగా తెరకెక్కిన 'జటాధర' మూవీ ఈనెల 7వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. మూవీ ప్రమోషన్ లో భాగంగా మేకర్స్ ఇప్పటికే ఓ ట్రైలర్ విడుదల చేసిన మేకర్స్ ..బుధవారం మరో ట్రైలర్ విడుదల చేశారు. వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించిన ఈ మూవీ యాక్షన్ అడ్వెంచర్, హర్రర్ ఫాంటసీ మూవీగా తెరకెక్కించారు. బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా, ప్రముఖ నటి శిల్పా శిరోద్కర్ కీలక పాత్రలు పోషించారు.జీ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ తెలుగు-హిందీ ద్విభాషా చిత్రం 'జటాధర' అనంత పద్మనాభ స్వామి ఆలయం స్ఫూర్తితో కథనం సాగుతూ ధన పిశాచి దుశ్చర్యలు, దానిని ఎదుర్కొనేందుకు హీరో సాహసాలు ట్రైలర్‌లో కనిపించాయి. ఆ బ్రహ్మదేవుడి సృష్టిలో చీకటి కోణం ధన పిశాచి అన్న డైలాగ్ ..బలి సరిపోలేదురా అంటూ ధన పిశాచి దాడికి దిగడం వంటి సన్నివేశాలు విజువల్ వండర్ గా గూస్ బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. ఆధ్యాత్మిక అంశాలు, హర్రర్ సంఘటనలకు కుటుంబ భావోద్వేగాలను మిక్స్ చేసి రూపొందించిన సినిమా ఆసక్తికరంగా ఉండబోతుందని ట్రైలర్ స్పష్టం చేసింది. మొత్తంగా మూవీ నుంచి వచ్చిన సెకండ్ ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచేదిగా ఉంది.





## అది మీడియా సృష్టి

### - అడవి శేష్

బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన పదం అని నటుడు అడివి శేష్ తన అభిప్రాయపడ్డారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'డెకాయిట్' మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇదే తేదీన యశ్ నటిస్తోన్న 'టాక్సిక్' కూడా విడుదల కానుంది. దీంతో ఈ రెండు సినిమాల మధ్య బాక్సాఫీస్ వార్ తప్పదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. తాజాగా దీనిపై అడివిశేష్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. టాక్సిక్' సినిమాకు మేం భయపడడం లేదు. నేను ఎప్పుడూ సైలెంట్‌గా వచ్చి హిట్‌ను సొంతం చేసుకుంటాను. ప్రేక్షకులు కనీసం ఊహించని చోట వాళ్లను ఆశ్చర్యపరచడం నా అలవాటు. ఇక ఒకేసారి రెండు సినిమాలు విడుదలై హిట్‌లు సొంతం చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. 2018లో యశ్ నటించిన 'కేజీఎఫ్' షారుక్ 'జీరో' ఒకేసారి విడుదలయ్యాయి. రెండూ ఆదరణ సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు కూడా అంతే మా రెండు చిత్రాలు హిట్ అవుతాయని నాకు నమ్మకం ఉందన్నారు. రెండు సినిమాలు ఒకేరోజు ప్రేక్షకుల ముందుకు వస్తే వాటిలో ఒకటి ఫ్లాప్ అవుతుందనేది పూర్తిగా అసత్యం. ప్రేక్షకులే విజేతను నిర్ణయిస్తారు. 'లగాన్', 'గదర్: ఏక్ ప్రేమ్ కథ' ఒకేసారి వచ్చి రెండూ బ్లాక్‌బస్టర్ విజయాలను సొంతం చేసుకున్నాయి. బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన ఒక పదమంతే. దాన్ని ప్రేక్షకులు పట్టించుకోరు. కథ బాగుంటే అది ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పిస్తుంది. ఆ వారాంతంలో ఏదైనా పండగ వస్తే అప్పుడు మరింత సందడి నెలకొంటుందని అడివి శేష్ చెప్పారు.

## కేజీఎఫ్' ఫేమ్ హరీశ్ రాయ్ కన్నుమూత

శాండల్‌వుడ్‌లో విషాదం నెలకొంది. కన్నడ నటుడు, 'కేజీఎఫ్' ఫేమ్ హరీశ్ రాయ్ కన్నుమూశారు. గత కొంతకాలంగా థైరాయిడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన నేడు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో కన్నడ సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. హరీశ్ రాయ్ తన సుదీర్ఘ నట జీవితంలో ఎన్నో సినిమాల్లో తనదైన నటనతో ప్రేక్షకులను మెప్పించారు. 'ఓం' (1995) సినిమాలో డాన్

రాయ్‌గా, 'కేజీఎఫ్' సిరీస్‌లో ఖాసిం చాచా గా ఆయన చేసిన పాత్రలు ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతాయి. మూడేళ్ల క్రితం ఒక ఇంటర్వ్యూలో హరీశ్ రాయ్ తన అనారోగ్య పరిస్థితిని వెల్లడించారు. ఆర్థిక సాయం చేయాలని ఆయన సినీ ప్రముఖులను కోరగా, పలువురు హీరోలు స్పందించి సహాయం అందించారు. కేజీఎఫ్‌లో హరీశ్ రాయ్ గడ్డం పెంచడానికి కూడా ఒక కారణం ఉంది. ఆ టైంలో అతడు క్యాన్సర్‌తో బాధ పడుతుండగా.. క్యాన్సర్ వలన గొంతు వాచిపోయింది. అది కనపడకుండా ఉండేందుకు గడ్డం పెంచానంటూ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకోచ్చాడు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**